www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

గురువారం 16 జనవరి 2025

సంపుటి :06  సంచిక : 228 ,  పేజీలు : 12  వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



## స్థానికులతో కలిసి ఉత్సాహంగా పతంగులను ఎగరవేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 15:**

సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో స్థానిక కొలిపుర లో స్థానికులతో కలిసి ఉత్సాహంగా పతంగులను ఎమ్మెల్యే ఎగరవేశారు. అంతకుముందు స్థానికులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు, రైతులు పాడి పంటలు సిరిసంపదలు, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు వీరితోపాటు బిజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయకులు జోగు రవి, విజయ్ . మయూర్ చంద్ర. అర్జున్. అశోక్ రెడ్డి.నిఖిల్ తదితులున్నారు

## కృష్ణా నదీ జలాల విషయంలో బలమైన వాదనలు చేయాలి

**- సీఎం రేవంత్ రెడ్డి**

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 15:



కృష్ణా నదీ జలాల విషయంలో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ట్రైబ్యునల్-II (కేడబ్ల్యూడీటీ-II) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణకు అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు జరిపేలా వాదనలు ఉండాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాలి. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య

మిగతా2లో..



## నౌకాదళం మరింత బలోపేతం

- అత్యాధునిక అస్త్రాల జోడింపు
- యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

**ముంబయి,జనవరి15( వెలుతురు):**

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ

మిగతా2లో..

## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు
- తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ట్ సంజయ్ పాల్ నియామకం

మిగతా2లో..

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం

## కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

- క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి



**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**

మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం

మిగతా2లో..

## పసుపు రైతుల జీవితాల్లో కొత్త కాంతులు రాబోతున్నయ్

- ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే



- బోర్డును సాధించిన అరవింద్ కు అభినందనలు
- పసుపు బోర్డుకు సహకరించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ధన్యవాదాలు
- పసుపు బోర్డు వల్ల ఈ ప్రాంత రైతులకు అనేక ప్రయోజనాలు
- పసుపు రైతులకు గిట్టుబాటు సమస్యే ఉండదు
- పసుపు బోర్డుకు కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం
- బోర్డు సాధనకు పోరాడిన పసుపు రైతులందరికీ హ్యాట్సాఫ్...

మిగతా2లో..

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- నిజామాబాద్ పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్న బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు జనవరి 15:**



నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు పండించే రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు రాబోతున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును



## కృష్ణా నదీ జలాల విషయంలో బలమైన వాదనలు చేయాలి

చేపట్టాలనిసూచించింది.కేడబ్ల్యూడీటీ–II తదుపరి విధివిధానాల (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్)పై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వదు.ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి–బానకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలన్నారు,ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు,పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని కోరారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు,ఈ సమీక్షలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు(నీటి పారుదల) ఆదిత్యనాథ్ దాస్ ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నౌకాదళం మరింత బలోపేతం

నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్ఢ్యనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ–సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా... 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

### కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లగ్మ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఎ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

# పసుపు రైతుల జీవితాల్లో కొత్త కాంతులు రాబోతున్నయ్

(మొదటి పేజీ తరువాయి..)

నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, తనను గెలిపిస్తే పసుపు బోర్డును ఏర్పాటు చేయిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డ అరవింద్ అనుకున్నది సాధించినందుకు ఆనందంగా ఉందని చెప్పారు. బోర్డు ఏర్పాటుకు సహకరించిన మంత్రి పీయూష్ గోయల్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం రోజున నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఢిల్లీ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని తన కార్యాలయం నుండి వర్చువల్ గా హాజరై ప్రసంగిస్తూ బోర్డు ఏర్పాటు కోసం క్రుషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.....

అందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు. ఈరోజు రైతుల పండుగ. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల ప్రజలకు ఇయాళ శుభవార్త అందించిన మహనీయుడు ప్రధాని నరేంద్రమోదీ, సహకరించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు, ఈ బోర్డు ఏర్పాటులో కర్త,కర్మ, క్రియగా ఉంటూ మొండిపట్టుతో విజయం సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బోర్డు ఛైర్మన్ గా నియమితులైన పల్లె గంగారెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేలకు, పసుపు రైతులకు అభినందనలు.

సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన ఈ శుభ ఘడియల్లో పసుపు బోర్డును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. గతంలో పసుపు బోర్డు కోసం 178మంది పసుపు రైతులు లోక్ సభ ఎన్నికల్లో నామినేషన్లు వేసి పసుపు బోర్డు అంశాన్ని జాతీయస్థాయిలోకి తీసుకెళ్లారు. "బీజేపీ ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డును తీసుకురాకపోతే రాజీనామా చేస్తా" నని ధర్మపురి అరవింద్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డ ధర్మపురి అరవింద్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ప్రత్యేక అభినందనలు.

ఎందుకంటే పసుపు బోర్డు ఏర్పాటువల్ల ఈ ప్రాంత ప్రజలకు అనేక ప్రయోజనాలు కలగబోతున్నయ్. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు కలగబోతున్నయ్. పసుపు ఉత్పత్తుల ధరను బోర్డు నిర్ణయిస్తుంది. పసుపు దిగుబడి ఎక్కువైనా గిట్టుబాటు ధర రాదనే బాధే ఉండదు. పసుపు బోర్డే రైతు ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి వాటిని ప్రత్యేక స్టోరేజీల్లో ఉంచుతుంది. బ్రాండింగ్, ప్రమోషన్ స్కీమ్స్, ప్యాక్కింగ్ తోపాటు జాతీయంగా, అంతర్జాతీయ ఎగుమతులను చేసే అవకాశముంది.

ప్రతి ఏటా పసుపు బోర్డుకు కేంద్రం బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తుంది. ప్రక్రుతి వైపరీత్యాలవల్ల పంట నష్టపోతే రైతులు నష్టపోకుండా పంట బీమాకు చర్యలు తీసుకుంటుంది. క్వాలిటీ డిపార్ట్మెంట్ ఏర్పాటు ద్వారా నిరంతరం క్వాలిటీ చెక్ మరియు క్వాలిటీ పెంచే విధంగా చర్యలు తీసుకుంటారు. అంతిమంగా బోర్డు ఏర్పాటుతో పసుపు పంటను పండిస్తున్న రైతులకు మంచి రోజులు రాబోతున్నాయని తెలియజేసుకుంటూ... మీ అందరికీ మరోసారి సంక్రాంతి శుబాకాంక్షలు తెలియజేస్తున్నా...

# కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

- సెమీ కండక్టర్ల ఉత్పత్తిపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చ

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**



ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.

# రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

- ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ
- రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ
- వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**

తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. ఢిల్లీలోని కేసి వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. సంస్థాగత అంశాలతో పాటు, శాఖల వారీగా పనితీరుపై సమీక్ష చేపట్టారు. కేసీ వేణు గోపాల్ మంత్రులతో ముఖాముఖి భేటీలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ



నిర్వహించనున్నట్లు తెలిపారు. 'సంవిధాన్ బచావో' ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఈ నెలాఖరు కల్లా నామినేటేడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. పీసీసీ కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ' (డీసీసీ) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు ప్రతిపాదించి, సిఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వనుంది అధిష్ఠానం. వచ్చే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా సమిష్టిగా సన్నద్ధం కావాలని నిర్దేశర చేశారన్నారు. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పై అధిష్ఠానం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# సుప్రీంకోర్టు తీర్పు కేటీఆర్‌కు చెంపపెట్టు

- కుంభకోణం..లంబకోణం లేదంటూ వ్యాఖ్యలా
- మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**

సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెంపపెట్టని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము దోచుకున్న కేటీఆర్.. కుంభకోణం లేదు లంబకోణం లేదని అన్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటే అక్రమ కేసులు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని ప్రభుత్వ విప్ తేల్చి చెప్పారు. ఇందుకు కోర్టులూ ప్రభుత్వానికి సహకరించడం సంతోషంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లాగా ఇళ్ల తలుపులు విరగొట్టి మరీ అరెస్టులు చేయడం లేదని ఆయన విమర్శించారు. తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని కేటీఆర్ చెప్తున్నారని, ఇప్పుడు ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును కేటీఆర్ ఆశ్రయించారని, అందుకు న్యాయస్థానం నిరాకరించిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దీనిపై ఆయన ఉన్నత న్యాయస్థానానికి వెళ్లినా సుప్రీంకోర్టు తన తీర్పుతో కేటీఆర్‌కు చెంపదెబ్బ కొట్టినట్లయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. ఏసీబీ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో న్యాయం ఉందని అందుకే కోర్టులు కేటీఆర్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని శ్రీనివాస్ చెప్పారు. కేసుల్లో కేటీఆర్ ఇప్పటివరకూ చేసిన హంగామాకు, చేస్తున్న దానికి సైతం బహిరంగ క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాగా, ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకోలేమంటూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం

- షెడ్‌లో నిల్వ చేసిన పత్తి బస్తాలు దగ్ధం

**ఖమ్మం,జనవరి15( వెలుతురు):**



రైతుల పండుగ కనుమ వేళ ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. 15వ తేదీ రాత్రి సమయంలో మార్కెట్ యార్డ్ షెడ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లో వ్యాపించడంతో షెడ్‌లో నిల్వచేసిన పత్తి బస్తాలు తగలబడ్డాయి. మంటలు ఉవ్వెత్తున ఎగసిపడటంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ఫైరిరజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ఘటనలో దాదాపు మార్కెట్ గోడౌన్?లో నిల్వ ఉంచిన 400 పత్తి బస్తాలు మంటల్లో దగ్ధం అయినట్లు సమాచారం. ఖరీదు చేసిన పత్తి మంటల్లో కాలి పోవడంతో పత్తి వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారాం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి.. అగ్ని ప్రమాదానికి గల కారణం ఏంటన్న దానిపై ఆరా తీస్తున్నారు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది తెలియాల్సి ఉంది. అగ్ని ప్రమాదం జరగడంతో మార్కెట్‌కు వచ్చిన రైతులు భయాందోళనకు గురి అయ్యారు.

# ఇబ్రహీం పట్నం లో స్టేడియం నిర్మాణం కోసం కృషి

- ఎమ్మెల్యే రంగారెడ్డి



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 15:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు,మంచాల మండల కేంద్రంలో మంచాల్ సూపర్ స్టార్స్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు ప్రథమ , ద్వితీయ బహుమతులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు,అనంతరం జాపాల్ గ్రామం లో కీ.శే" చేతాళ్ల సంజీవ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని పోటీల్లో గెలిచిన క్రీడాకారులను అభినందించి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎంతోమంది క్రిడాకారులున్నారని సరైన శిక్షణ లేక వారి ప్రతిభ కనబడటం లేదని అన్నారు . మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని రాష్ట్ర స్థాయి , జాతీయ స్థాయిలో ఎదిగేలా సహాయంఅందిస్తామనిఅన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గం లో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు , రాష్ట్ర , జిల్లా నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతల కీలక సమావేశం



**న్యూఢిల్లీ వెలుతురు జనవరి 15:**
సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.

### ఫిబ్రవరిలో రాహుల్‌గాంధీ సభ

ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు" ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# కంట్రీ మేడ్ గన్స్ విక్రయేత అరెస్ట్

- వల వేసి పట్టుకున్న భువనగిరి ఎస్ ఓ టీ పోలీసులు
- యూపీ కి చెందిన హరే కృష్ణ యాదవ్ అరెస్ట్
- మూడు కంట్రీ మేడ్ గన్స్ తో పాటు ఓ తపంచా స్వాధీనం



(రాపర్తి భాస్కర్ గౌడ్)




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, అక్టోబర్ 15:**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కంట్రీ మేడ్ గన్స్ ను విక్రయించేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తిని రాచకొండ పోలీస్ కమీషనరేట్ యాదాద్రి భువనగిరి ఎస్ ఓ టీ పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన హరే కృష్ణా యాదవ్ అనే వ్యక్తి కంట్రీ మేడ్ గన్స్ ను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఎస్ ఓ టీ పోలీసులకు పక్క సమాచారం రావడంతో పోలీసులు రంగంలోకి దిగి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్ లో యాదాద్రి భువనగిరి ఎస్ ఓ టీ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్కడ మాటు వేసి పోలీసులు హరే కృష్ణ యాదవ్ ను అదుపు లోకి తీసుకొని అతని వద్ద నుంచి ఒక తపంచా తో పాటు మరో మూడు కంట్రీ మేడ్ గన్స్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఈ ఘటనపై కేసు నమోదుచేసి పోలీసులు విచారిస్తున్నారు, అయితే పోలీసులు అరెస్ట్ చేసిన హరే కృష్ణ యాదవ్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు సైతం మీడియా సమావేశంలో వెల్లడించారు.
అయితే ఈ కేసులో ఇప్పటికే కీలక విషయాలను పోలీసులు సేకరించారని ఆయన వెల్లడించారు, అయితే ఆయన ఎప్పటి నుంచి ఈ వ్యవహారం చేస్తున్నారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలుస్తోంది, కాగా ఇటీవలి కాలంలో రాష్ట్రంలో కొన్ని చోట్ల గన్ పేల్చి సంఘటనలు జరిగిన తర్వాత పోలీసులు అనేక చోట్ల సోదాలు నిర్వహించి పలు పత్రాలు లేని ఇతర వ్యక్తులను నుంచి గనులను స్వాధీనం చేసుకున్నారు,

# రైతుభరోసా తదితర పథకాల అమలు

- 21 నుంచి గ్రామ సభల ద్వారా ఎంపిక
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సి.ఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి,



ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్దిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్దిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. ప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుగు ప్రయాణంలో నగరవాసులు

- టోల్ గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యాదాద్రి జిల్లా పరిధిలోని పంతంగిటోల్ ప్లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి. పంతంగి టోల్ ప్లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణ వైపు వాహనాలను అనుమతిస్తున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఏపీ వ్యాప్తంగా ప్రయాణ ప్రాంగణాల్లోనూ రద్దీ పెరుగుతోంది. సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగుపయనమవడంతో విజయవాడ బస్టాండ్, రైల్వే



స్టేషన్‌లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాలకు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు 116 అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదనపు బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని.. సాధారణ ఛార్జీలే వసూల చేస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తెలిపింది.

SANKARA EYE FOUNDATION, INDIA
Sri Kanchi Kamakoti Medical Trust
Phoenix Foundation
KOMATIREDDY SUSHEELAMMA FOUNDATION
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్
ఆధ్వర్యంలో
జిల్లా అంధత్వ నివారణ సంస్థ
శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న
ఉచిత కంటి వైద్యశిబిరం



ఫోన్: 040-23456600, 7845878423, 9789645361
తేది: 19.01.2025, ఆదివారం
సమయం: ఉ॥ 9గం॥లనుండి మ॥ 2గం॥ల వరకు
స్థలం: కోమటిరెడ్డి గారి క్యాంప్ కార్యాలయం-మునుగోడు

ఈనెల 19న(ఆదివారం)
మునుగోడులో
ఉచిత కంటి వైద్య శిబిరం
మునుగోడు నియోజకవర్గ (మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల ప్రజలకు మాత్రమే) ప్రజలకు శుభవార్త. ఈనెల 19న(ఆదివారం) మునుగోడు లో ఉచిత కంటి వైద్య శిబిరం
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు
సమయం:-
ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు
వేదిక:-
కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం మునుగోడు
గమనిక:-
గ్రామాల నుండి పేషెంట్ వైద్య శిబిరానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు. కంటి పరీక్షల అనంతరం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కూడా కలదు
ముఖ్య గమనిక:-
వైద్య శిబిరానికి వచ్చే ప్రతి పేషెంట్ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రాగలరు

# సంపాదకీయం..

## సంక్రాంతి పండగంటే..
# పందాలేనా ..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంతవాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్బు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది. సంక్రాంతి అనగానే స్ఫురణకు వచ్చేవి కోడి పందేలు. అక్కడక్కడ ఎడ్ల, పొట్టేళ్ల, గుర్రాల ఇత్యాది పందేలూ నిర్వహిస్తారు. సంప్రదాయాల పేరిట నిర్వహించే ఈ పందేల కేంద్రంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలే ప్రధానంగా నిలుస్తు న్నాయి. చీట్ల పేక, గుండాట దగ్గర నుంచి అత్యాధునిక కేసినో వరకు జూద క్రీడలదే హవా. రెండు మూడు రోజుల్లో కోట్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండడంతో ఏటా వీటిపై నిర్వాహకులకు అధిక మక్కువ చూపుతున్నారు. ఈయేడు కూడా యధావిధిగానే ఇలాంటివన్నీ సాగాయి. కోడి పందేలనగానే టక్కున గుర్తుకొచ్చేవి గోదావరి జిల్లాలు. కోడి పందేలకు రాజధానిగా భీమవరం విరాజిల్లుతుండగా ఆ సంప్రదా యాన్ని మరోమారు ఈ యేడు కూడా కొనసాగించారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఇలాంటి పందాలను తెరచాటుగా నడిపించాయి. ఎక్కడో మారుమూలన రహస్యంగా జరిగే పందేలు రానురాను జాతీయ, రాష్ట్ర రహదారుల మీదికొచ్చేశాయి. కొన్ని చోట్ల నగర, పట్టణ నడుబొడ్డున ఎలాంటి భయం లేకుండా పందేలు నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే బరులు క్రికెట్ స్టేడియాలను తలపింపజేసాయి. పెద్ద హీరోల సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లకు ఎంత మాత్రం తీసిపోవడం లేదు. సినిమా సెట్టింగ్‌లను మించిన వైభోగం కోడి పందేల బరుల వద్ద కనిపించిది. ఎకరాలకు ఎకరాల్లో నిర్వహించే పందేల వీక్షకుల కోసం గ్యాలరీలు, ఎల్‌ఇడి స్క్రీన్లు, రాత్రిపూట పందేల నిర్వహణ కోసం మిరుమిట్లు గొల్పే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసారు. పందెం రాయుళ్ల సౌకర్యార్థం జిఎస్‌టి, ఇడి, ఐటి వంటి ఇబ్బందుల్లేకుండా స్పాట్ క్యాష్ విధానం, బ్లాక్ మనీ చెలామణి వంటి సదుపాయాలు పుష్కలంగా అమల్లోకి వచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో ఈ పందాలను చూసి సరదా తీర్చుకునే వారు సైతం సొంత వాహనాలు వేసుకుని ఆయా ప్రాంతాల్లో తిష్టవేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ ముందస్తు ఒప్పందాలు యధావిదిగానే సాగాయి. హోటళ్లు నిండిపోయాయి. పూర్తిగా వ్యాపారాం సజావుగా సాగింది. ఇదంతా కోట్లల్లో ఉంటుందంటే నమ్మగలమా అని అనుమానాలు కలుగుతున్నాయి. పందాలలో పాల్గొనే వారు ఆస్తుల తనఖా, బంగారు ఆభరణాల తాకట్టు సౌలభ్యం కూడా అందుబాటులోకి రావడం మరో పరాకాష్ట. ఇంత యధేచ్ఛగా జూదం బరితెగించినా, ఏటా దీని విస్తృతి పెరుగుతున్నా అడ్డుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన జూదం విలువెంతో వెలకలట్టడం కష్టమే. రూ. ఐదారు వేల కోట్లకు పైమాటేనన్నది ఆరి తేరిన కన్‌స్టలెన్సీల, ఆన్‌లైన్ బెట్టింగ్ ఏజెన్సీల మాట. ఆ అంచనా కూడా తక్కువేనని, అంతకు నాలుగైదు రెట్లని చెప్పేవారూ కూడా ఉన్నారు.సంక్రాంతి జూదంలో ఆస్తులు, డబ్బు పోగొట్టుకొని అప్పుల పాలైన, వీధిన పడ్డ కుటుంబాలనేకం ఏటా కనబుడుతున్నా వారిలో పరివర్తన రావడం లేదు. జూదంతోనే ఆగట్లేదు. మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంది. ఈ ముసుగులో అక్రమ, నాసిరకం మద్యం విచ్చలవిడిగా ఏరులై పారింది. సారాపై నిషేధం ఉన్నా కాపుసారా కోడి పందేల బరులను ముంచెత్తింది. జూదాలకు తోడు మందు, ఉక్క లేనిదే బరులవద్ద అడుగు పడలేదు. జిల్లాలు, రాష్ట్రాలు దాటి కార్లలో సైతం వచ్చి కోడి పందేల్లో పాల్గొంటున్నారంటే అది ఎంతకు దారితీస్తుందో అన్న భయాందోళనలు కూడా కనిపిస్తున్నాయి. జాక్ పాట్ తగులుతుందన్న ఆశ...ఒక వైపు, తక్కువ సమయంలో అధిక మొత్తం చేజిక్కించుకోవాలన్న దురాశ కారణంగా పందాలకు గిరాకీ పెరుగుతోంది. ఇటువంటి దారుణ పరిస్థితులను అడ్డుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. సంక్రాంతి సందడి అంటే ఇదేనంటూ సాగేలా మున్ముందు రూఢి కానుంది.






## లవంగాలు ఆరోగ్యానికి చాలా మంచివి.

వాటిని విత్తనం లేదా పొడి రూపంలో వంటకాల్లో ఉపయోగిస్తారు.
లవంగాలను సాంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగిస్తారు.
లవంగాలు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి.
లవంగాలు తినడం వల్ల నోటి ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి.
లవంగాలు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది.
లవంగాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.
లవంగాలు తినడం వల్ల దగ్గు తగ్గుతుంది.
లవంగాలు తినడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది.
లవంగాలు తినడం వల్ల జుట్టు పెరుగుతుంది.
లవంగాలు తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.
లవంగాలు తినడం వల్ల ఉబ్బసం తగ్గుతుంది.
టీలో శొంఠికి బదులు లవంగాలు వేసి తాగిన ఉపశమనం కలుగుతుంది.
జీర్ణ సమస్యలతో బాధపడేవారు వీటిని వేయించి పొడిచేసి తేనెలో కలిపి తీసుకుంటే జీర్ణము అవుతుంది.
మూడు లీటర్ల నీళ్ళలో నాలుగు గ్రాముల లవంగాలు వేసి నీళ్లు సగం అయ్యేవరకు మరిగించి తాగితే కలరా విరేచనాలుతగ్గుతాయి.

## బీరకాయతో ఎన్నో లాభాలు..!?
# వైద్య నిలయం సలహాలు.

*షుగర్ వ్యాధిని నియంత్రిస్తుంది.*
*తాగుబోతులకి సంజీవని బీరకాయ.*
*ఆల్కహాల్ వల్ల దెబ్బతిన్న కాలేయ రక్షణ.*

అల్సర్లు, కడుపులో మంటలతో బాధపడే వాళ్లకి మంచి మందులా పని చేస్తుంది.
అంధత్వ నివారణలోనూ తోడ్పడుతుంది.
బీరకాయల్లోని పెప్టయిడ్స్, ఆల్కలాయిడ్లూ రక్తంలోనూ మూత్రంలోనూ ఉండే చక్కెర నిల్వల శాతాన్ని తగ్గించేందుకూ తోడ్పడతాయి. బీరకాయలు రక్తశుద్ధికీ, కాలేయ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతాయి.
ఆల్కహాల్ వల్ల దెబ్బతిన్న కాలేయాన్నీ రక్షిస్తుంది.
బీరలోని మాంగనీసు జీర్ణక్రియా ఎంజైముల ఉత్పత్తిని పెంచడంద్వారా చక్కెరవ్యాధినీ నియంత్రిస్తుంది.
బీరకాయలోని విటమిన్-ఎ కంటికండరాల బలహీనత కారణంగా తలెత్తే అంధత్వాన్ని నివారిస్తుందని తాజా పరిశోధనలో తేలింది.
అల్సర్లు, కడుపులో మంటలతో బాధపడేవాళ్లకి బీరకాయ మందులా పనిచేస్తుంది.
బీరకాయల్లోని విటమిన్ బి6 ఎనీమియాను నివారిస్తుంది. దీనిని ఆరేళ్లపాటు ఆహారంలో భాగంగా చేసుకున్నవాళ్లలో కంటి కండరాల క్షీణత 25 శాతం వరకూ తగ్గిందని పరిశోధనల్లో తేలింది.



## మోహన్ భగవత్ వ్యాఖ్యలు
# దేశద్రోహం కిందకే వస్తాయి

- రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా
- కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):** అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్దాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్దాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్య్రం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్దాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని



కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవానానికి ఇందిరాభవన్‌గా నామాకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెఎస్ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్య్రం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని, దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాళ్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడించారు.



## హయత్ నగర్ లో కన్నుల విందు చేసిన గంగిరెద్దుల ఆటలు

**వెలుతురు, హయత్ నగర్, జనవరి 15:**



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో బుధ వారం పలు ప్రాంతాల్లో కనుమ పండుగను పురస్కరించుకొని గంగిరెద్దుల వారి ఊరేగింపు కన్నుల పండుగగా సాగాయి ,ఇందులో భాగంగా హయత్ నగర్ లోని పలు ప్రాంతాల్లో వైభవంగా కనుమ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాదంతా రైతన్న కష్టసుఖాల్లో తోడుగా నిలిచే పశువులను పూజించి పండగ చేసుకునే రోజు కనుమ పండుగ ఈ సందర్భంగా మహిళలు పశువులకు పూజలను నిర్వహించారు. గంగిరెద్దులవారు తమ ఆవులను అందంగా అలంకరించి పలు కాలనీ వీధుల్లో ఊరేగించారు.ఈ సందర్భంగా మహిళలు పూజలను ఘనంగా నిర్వహించారు,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, అలాగే మహిళలు ఇచ్చిన కానుకలను గంగిరెద్దులవారు స్వీకరించారు,

## మలక్ పేటలో ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



**వెలుతురు, సిటీ కల్చరల్ 15 జనవరి:**
బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బ హేన్ జీ కుమారి మాయావతి జన్మ దిన (జన కళ్యాణ్ దివస్) వేడుకలు బీ ఎస్పీ యకత్ పుర నియోజకవర్గం అద్యక్షులు రవికిష్టన్ ఆధ్యర్యంలో బుధవారం మలక్ పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ అల్లోల రమేష్, హైదరాబాద్ జిల్లా అధ్య క్షులు పి.వై.గిరి మహా రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబ రాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ...బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షీ రాం అడుగుజాడలలో ఆమె నడు స్తూ బీసీ, ఎస్సి, ఎస్టీ, మై నారిటీల అభ్యున్నతి కోసం కృషిచే శారని, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ఆమె అనుసరించారని, రాబోయే రోజుల్లో ఆమె ప్రధాన మం త్రి పీఠాన్ని అధిరోహించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు అల్లం పల్లిమని బాబు, కోశా దికారి రాజ్ కుమార్, సెక్రెటరీ లక్ష్మణ్ యాకుత్ పుర నియోజకవర్గం ఇన్చార్జి పవన్, గోష మహల్ ని యోజకవర్గం అధ్యక్షులు నందెష్ కుమార్, రాజేష్ ,సోను, సురేంద ర్,కార్తీక్, సంతోష్, శ్రీను, ఆకాశ్, శ్రీనివాస్,రమేష్, మురళీ,శివ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేరా భారత్ మహాన్ మిలిటరీ జవాన్లకు సలాం




**శంకర్ పల్లి వెలుతురు జనవరి 15**
రంగారెడ్డి జిల్లా, శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సేవ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఆర్మీ డే దినోత్సవాన్ని ఘనంగా చేయడం జరిగింది. ఎక్స్ ఆర్మీ ఆఫీసర్స్ జగదీష్ గారు, ముకుంద రావు గారు, అడివయ్యా చారి గారిని సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు శాలువలతో సత్కరించి మెమెంటోలని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఆర్మీ డే చేయడం సంక్రాంతి పండుగ కంటే ఎక్కువ ఆనందాన్ని ఇస్తున్నాదని పేర్కొన్నారు. జగదీష్ మాట్లాడుతూ రిటైర్మెంట్ అయినా కూడా మిలిటరీ జవాన్ సేవలను గుర్తుపెట్టుకుని సన్మానించడం సేవ్ ఫౌండేషన్ గొప్పతనం అన్నారు. ముకుందరావు మాట్లాడుతూ బార్డర్లో మేము డ్యూటీ చేస్తున్నప్పుడు మా ఆహారంలో ఇసుక కూడా పడుతుందని దాన్ని తొలగించి తినవలసి వస్తుందన్నారు. అడివయ చారి మాట్లాడుతూ కనురెప్ప పాటు కూడా నిర్లక్ష్యం చేయకుండా డ్యూటీ చేయాల్సి వస్తుందని, లేకుంటే ప్రాణం పోగొట్టుకోవడమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ నాగమణి, టీచర్లు కళావతి, గాయత్రి, ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేనేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, రవీందర్ బ్లాక్ బెల్ట్, పరివేద రవి, గంగాధర్, జంగయ్య, వైభవ్, నర్సింలు, ఆశ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్మీ డే సందర్భంగా స్వీట్లను పంచడం జరిగింది.

## నెల్లికంటీ పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులార్పించిన మాజీ సర్పంచ్ గుర్రాల పరమేశ

**మునుగోడు వెలుతురు జనవరి 15:**



మునుగోడు మండల పరిధిలోని ఎలగలగూడెం గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటీ సత్యం మాతృమూర్తి నెల్లికంటీ పార్వతమ్మ బుదవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల పరమేశ్ పార్వతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 17న బీసీ మేధావుల సదస్సు

### బీసీ సంఘం నేత గుజ్జ సత్యం

**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, జనవరి 15 :**
జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈనెల 17వ తేదీన శుక్రవారం నాడు కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్ లో బీసీ మేధావుల సదస్సు నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తెలిపారు. బుధవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర కులగణన సర్వేను వంద శాతం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సత్యం తెలిపారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని, స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి అఖిలపక్షంతో వెళ్లాలని సత్యం కోరారు. దేశంలో జరిగే జనగణనలో బీసీ కుల గణన చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు సత్యం తెలిపారు. సదస్సులో అఖిల పక్ష ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, డాక్టర్లు, వివిధ పార్టీల ప్రతినిధులు, కులసంఘాల బాధ్యులు, ప్రజా సంఘాల నేతలు, సమాజ సేవకులు, మీడియా ప్రతినిధులు, మహిళా, యువజన, విద్యార్థి నేతలు అందరూ పాల్గొని బీసీ రిజర్వేషన్లపై సదస్సులో చర్చించి, విశ్లేషించి తీర్మాణాలు చేయాలని గుజ్జ సత్యం పిలుపునిచ్చారు.

## నూతనంగా ఎన్నికైన బిజెపి మండల, మున్సిపల్ అధ్యక్షులను సన్మానించిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం



**శంకర్‌పల్లి వెలుతురు జనవరి15**
శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా లీలావతి బయానంద్, దయాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా వాసుదేవ్ కన్నా ఎన్నికయ్యారు. బుధవారం మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వారు స్వామికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, మండల



పార్టీ మాజీ అధ్యక్షుడు రాములు గౌడ్, ప్రతాపరెడ్డి, ప్రవీణ్ కుమార్, మండల, మున్సిపల్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## చౌటపల్లి కి లిఫ్ట్ నీళ్లు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 15:**
పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు లిఫ్ట్ ద్వారా సాగునీరు సరఫరా అవుతుండంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. రైతులు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ కు పాలేరు నియోజకవర్గంలో ఉన్న బిడు భూములకు నీళ్లను అందించాలనే డిమాండ్ చేశారు, దీంతో రైతుల కోరిక సంకల్పంతో పాలేరు చెరువు నుండి బచ్చోడు దాక పైప్ లైన్ వేసి నీళ్లను అందించే ప్రయత్నం చేశారు,అయితే ఇటీవలి కాలంలో వచ్చిన అకాల వరదల్లో అంత మునిగి పోవటం, ట్రాన్స్ఫర్మ్ సామాన్లు దొంగలు దొంగిలించడం వలన చౌటపల్లి, బోడియాతండా, పురియా తండా గ్రామ రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి విషయం తెలియ జేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి శ్రీనివాస రెడ్డి స్పందించి వారం రోజుల్లో ఆ పనిని పూర్తి చేయించి సంక్రాంతి పండుగ సందర్భంగా లిఫ్ట్ ద్వారా నీళ్లు విడుదల



చేయించి రైతుల మొహాల్లో ఆనందం కల్పించరని రైతులు అంటున్నారు. అలాగే రైతుల సమస్యలు పరిష్కారం కోసం మంత్రి శ్రీనివాస రెడ్డి కృషి పట్ల రైతుల హర్షం వ్యక్తంచేస్తున్నారు ,

## డాక్టర్ వీరమల్ల లింగస్వామికి ఘన సన్మానం

- **సత్కరించిన గ్రామ ప్రజలు యువకులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 15**
కొమ్మాయి గూడెం గ్రామానికి చెందిన వీరమల్ల లింగస్వామి గౌడ్ కి యం ఎస్సీ, పీహెచ్డీ అనాటమీలొ,, మోకాలి కీలు దానిలో ఉన్నటువంటి వివిధ లిగమేంట్స్, మెనిస్కస్ లా పై చేసినటువంటి పరిశోధనలకు గాను డాక్టర్ డివై పాటేల్ విద్యాపీట్ యూనివర్సిటీ పూణే మహారాష్ట్ర వారు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతలు, తెచ్చిపెట్టిన సందర్భంగా, గ్రామానికి వచ్చిన లింగస్వామి గౌడ్ ను మంగళవారం నాడు గ్రామ ప్రజలు యువకులు, కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి ,పెంటయ్య, వెంకటేష్, మధు, గోపాల్, జగన్ ,రమేష్ ,సైదులు, వెంకటరమణ, శ్రీనివాస్ నాగభూషణ్, రమేష్ ,కృష్ణ, ఐలయ్య, శ్రీశైలం, అచ్చాలు నరసింహ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

- **ఫస్ట్ ప్రైస్ గెలుపొందిన నేరటోని గూడెం టీం**



**మునుగోడు, వెలుతురు జనవరి 15:**
మునుగోడు మండల పరిధిలోని సింగారం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటు సింగారం మరియు నేరటోని గూడెంలో రెండు టీములు కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఫస్ట్ ప్రైజ్ విన్నర్ గా నేరటోని గూడానికి చెందిన నేరటి స్వామి మరియు బాలు టీం ఫస్ట్ ప్రైజ్ కైవసం చేసుకున్నారు టీం సభ్యులు నేరటి నాగేష్ ఎంపల్ల వెంకన్న నేరటి పెద్ద నరసింహ నేరటి శ్రీను ఎంపల్ల ప్రవీణ్ ఎన్ నెహ్రూ నేరటిక్ కార్తీక్ ఎన్ స్వామి పి స్వామి ఎంపల్ల పరమేష్ ఎంపల ధోని లీడర్ కు పూర్తిగా సహకరించి విన్నర్గా గెలుపొందడం ఆనందోత్వంతో హర్ష వ్యక్తం చేస్తున్నారు.



## కొమ్మాయిగూడెం ప్రీమియర్ లీగ్ సీజన్ -3

- **బహుమతులు అందజేస్తున్న మారేపెల్లి మల్లారెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 15**
కొమ్మాయిగూడెం గ్రామంలో ప్రీమియర్ లీగ్ మ్యాచులు నిర్వహించారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు.
మొదటి బహుమతి : KMG ఛాంపియన్స్ కెప్టెన్ మహేష్ రెడ్డి
ద్వితీయ బహుమతి : KMG సూపర్ స్ట్రైకర్స్ కెప్టెన్ తండ కిరణ్ మారేపెల్లి మల్లారెడ్డి, అంజిరెడ్డి, రామ్ రెడ్డి, శేఖర్, మధుకర్ రెడ్డి, శివారెడ్డి వివేక్ నందా రెడ్డి బహుమతులు



అందజేశారు.
మల్లారెడ్డి మాట్లాడుతూ కొమ్మాయిగూడెం ప్రీమియర్ లీగ్ సీజన్ -3 ని విజయవంతం గా పూర్తి చేసిన సందర్భంగా ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. క్రీడారంగంలో గ్రామం ముందంజ ఉండాలని, నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో kpl -3 స్పాన్సర్స్, మహేష్ రెడ్డి, శివ, రాజు ,అమరేందర్, శేఖర్, వెంకటేష్, రమేష్, నవీన్ రెడ్డి, తదితరులు యువకులు గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఆస్ట్రేలియా మేయర్ తో సమావేశం అయిన ఎంపి చామల కిరణ్

### పలు అంశాలపై చర్చ

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 15:**
ఆస్ట్రేలియా రెడ్ ల్యాండ్ సిటీ కౌన్సిల్ బ్రిస్బేన్ మేయర్ తో బుధ వారం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు (ఎంపి )చామల కిరణ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు,ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ అంశాలను గురించి చర్చించారు , ఈ సందర్భంగా నగరాల అభివృద్ధి, క్రీడారంగం, పట్టణాభివృద్ధి, దిగుమతులు మరియు ఎగుమతులు, సినీ పరిశ్రమల అంశాలు మరియు నైపుణ్యాభివృద్ధిలో సహకారానికి గల అవకాశాల గురించి



చర్చించినట్లుగా ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తో పాటుగా పలువురు నాయకులు. అధికారులు, తదితరులం హాజరు కావడం జరిగినట్లుగా ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు,

# పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలి

- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్

**మనోహరాబాద్ వెలుతురు జనవరి 15:**
బుధవారం రోజున మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలని సమావేశంలో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, మాజీ సర్పంచ్ ఐలయ్య, సీనియర్ నాయకులు, పురం మహేష్, ప్రభాకర్ గౌడ్, నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, కొత్తూరు మల్లేష్, ఎర్రోళ్ల



కృష్ణ,భూపాల్ రెడ్డి,బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, విజయ్ ముదిరాజ్, ప్రణయ్, కిరణ్,శివరాం, ఎన్ సురేష్ . శేఖర్ గౌడ్. పారాశారం ముదిరాజ్ , ఆనంద్, బూత్ అధ్యక్షులు నారం రాజు, బాలకృష్ణ, సిహెచ్ రాజు, గిరీష్,

# ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలు...

- డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం సాధ్యం..
- రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం..
- బిఎస్పీ జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 15:**
రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ గిర్కల అన్నారు. మహనీయుల సిద్ధాంతాలను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పులే అంబేద్కర్ కాన్షీరాం చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. జన కళ్యాణ్ దివస్ (బిఎస్పీ చీఫ్ బెహన్ కుమారి మాయావతి జన్మదినం) సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం సాధ్యమన్నారు. మహనీయుల బాటలో ప్రయాణం చేసిన మాన్యశ్రీ కాన్సీరామ్ దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ లో బెహన్ మాయావతిని నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి చేయడం జరిగిందన్నారు. నేడు అదే బాటలో మాయావతి ఉన్నారని అన్నారు. నేడు దేశంలో అన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగ




వ్యతిరేక పార్టీలే ఉన్నాయన్నారు.
రాజ్యాంగంపై చేసే కుట్రలను మాయావతి ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరిస్తూన్నారని, రాజ్యాంగ పరిరక్షకురాలుగా ఉన్నారని అన్నారు. లౌకికతని విచ్చినం చేయడం, రిజర్వేషన్ లను తొలగించడం లాంటి ప్రక్రియలను నేటి పాలకులు చేస్తూన్నారని.. వారి కుట్రలను పసిగట్టి దేశ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. మాయావతికి దేశంలోని బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు మద్దతు ఇచ్చి ప్రధానిని చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వినయ్,పేస్కే కృష్ణ,పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్ష్యుడు శ్రీశైలం,న్యాల్కల్ మండల అధ్యక్షులు సతీష్, నాయకులు జనార్ధన్, సుధీర్, దర్శన్, ప్రశాంత్, రాములు, దేవదాస్, విజయ్, రాహుల్, శివ శంకర్, రాజు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖిజర్ యాఫై గోల్డ్ కప్ విజేత డాలి సిసి నగర్ కర్నూల్

- విన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 6.11.111 ప్రైజ్ మని...
- రన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 3,55,111 ప్రైజ్ మని...



**జహిరాబాద్ వెలుతురు జనవరి 15:**
క్రీడల్లో గెలుపోతములు సహజమని గెలిచిన వారికి గతం ఉంటుందని ఓడిన వారికి భవిష్యత్తు ఉంటుందని బిసి యువజన పార్టీ అధికిలో రామచంద్ర యాదవ్ అన్నారు. మంగళవారం నాడు పట్టణంలోని క్రీడ మైదానంలో ఖిజర్ యాఫై గోల్డ్ కప్. 3 ఫైనల్ పోటిలు మంగళవారం నాడు జరిగింది. టాస్ గెలిచి డాలి సిసి నగర్ కర్నూల్ మొదట బ్యాటింగ్ చేసింది. డాలి సిసి నిర్నిత 20 ఓవర్లలో ఆలౌట్ అయి 167 పరుగులు చేసింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేషనల్ కలిమ్ ఎలేవేన్ 20 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అవ్వడంతో 3 పరుగుల తేడాతో డాలి సిసి నగర్ కర్నూల్ ఖిజర్ యాఫై గోల్డ్ కప్. 3 విజేతగా నిలిచింది. అనంతరం ముఖ్య అతిథి బి సి వై పార్టీ అధినేత రామచంద్ర




యాదవ్ మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించి స్థానిక క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపుతూ స్థానికులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో ఆడాలని, ఇలాంటి కార్యక్రమాలు గత మూడు సంవత్సరాల నుండి తరచుగా నిర్వహించిన ఖిజర్ యాఫై ను అభినందించారు. అలాగే ఖిజర్ యాఫై అంచలంచలుగా ఎదుగుతూ ప్రజా ప్రతినిధి ఎదగాలని మనసారా కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు మైదానం అభివృద్ధి కోసం రెండు లక్షల రూపాయలు అందిస్తానని ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అనంతరం మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఇలాంటి గొప్ప టోర్నమెంట్ నిర్వహించడం, జహీరాబాద్ యువకులకు క్రికెట్ అభిమానుల్లో స్పూర్తిని నింపి, జాతీయస్థాయిలో ఆటగాళ్లను తీసుకొచ్చి జహీరాబాద్ లో బాగారెడ్డి స్టేడియంలో ఆడించి స్థానిక క్రీడాకారులు స్ఫూర్తి నింపినందుకు ఖిజర్ యాఫై కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
కార్యక్రమం నిర్వాహకులు ఖిజర్ యాఫై పర్యవేక్షణలో సాగింది. ముఖ్య అతిదులు సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, మాజీ ఎంపిటిసి దేశెట్టి పాటిల్, శుక్లవర్ధన్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ మక్సుదలి, స్టాండింగ్ ప్రెసిడెంట్ పబ్బతి సంతోష్ కుమార్, మీడియా ఇంచార్జ సయ్యద్ మహబూబ్ అలీ, అబ్దుల్లా సిద్ధికి,ఆదమ్ యాఫై, అబూద్ యాఫై, అధిల్ యాఫై, విజయ్ రాథోడ్, పబ్బతి రాకేష్, సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- వేగ నియంత్రణ డ్రమ్స్ పరికరాలను అందించిన పారిశ్రామికవేత్త ప్రసాద్ రెడ్డి...
- ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్..

**జహీరాబాద్ వెలుతురు జనవరి 15:**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్ పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన వేగ నియంత్రణ డ్రమ్స్ పరికరాలను కోహీర్ ఎస్ఐకి అందజేశారు. కోహిర్ ఎస్ ఐ ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం అతివేగమేనని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనాల వేగా నియంత్రణ ఎంతో అవసరం అన్నారు. ప్రమాదాల నివారణ కొరకు ప్రసాద్ రెడ్డి స్వచ్ఛందంగా వేగా నియంత్రణ పరికరాలు అందజేయడం పట్ల ప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్థానిక ప్రజలు ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, జహీరా బాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ముల్తానీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, నాయకులు చంద్రప్ప, అలీమ్, దుర్గ ప్రసాద్, మైసయ్య, ఏక్బాల్, సంజీవ్‌రావు, సాగర్ తదితరులు ఉన్నారు.

# ముగ్గులు వేసిన మహిళలకు బిజెపి నాయకుల బహుమతులు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 15:**
బీజేపీ జహీరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, హమాలీ కాలనీ, శాంతినగర్, రాంనగర్, గాంధీనగర్, రాచన్నపేట్ మరియు పలు కాలనీలలో ముగ్గులు వేసిన పలువురు మహిళలకు భారతీయ జనతా పార్టీ నాయకులు బహుమతులు జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, జహీరాబాద్ టౌన్ -1 అధ్యక్షులు పూల సంతోష్, జహీరాబాద్ టౌన్ -2 అధ్యక్షులు రమేష్ రెడ్డి, అరుణ్ కుమార్, టీ కిష్టారెడ్డి, ప్రొద్దుటూరు శ్రీనివాస్, సుదీర్ బండారి, అశోక్ బెల్కరి, పాలింకర్ సంతోష్, సోమ అనిల్, అప్పం శ్రవణ్, సంతోష్, జీవన్, అప్పం రమేష్, కే శోభారాణి, అర్చన సరదా, అంజలి వంశీ సూర్య, రాహుల్, నాగేందర్, సందీప్ విరాట్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కాలనీలో పలింకార్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోట్టీలు





**జహీరాబాద్ వెలుతురు జనవరి 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హమాలీ కాలనీ లో మహిళ సాధికారతకు సమానత్వం కోసం బీజేపీ నాయకుడు పలింకార్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో హమాలీ కాలనీ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, మఠం విశ్వనాధ్ స్వామి, శ్రీనివాస్ గుప్తా, అర్చనా శారద, అంజలి బెల్కేరి, విశ్వనాథ్ యాదవ్ లు పాల్గొని గెలుపొందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, హమాలీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఐటా క్యాలెండర్, జమాతే ఇస్లామి హింద్ డైరీల ఆవిష్కరణ...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 15:**



2025 సంవత్సరానికి సంబంధించిన ఐటా జహీరాబాద్ యూనిట్ క్యాలెండర్ మరియు జమాతే ఇస్లామి హింద్ యూనిట్ 2025 సంవత్సరపు డైరీను జహీరాబాద్ లోని ఇస్లామిక సెంటర్ లో జమాతే ఇస్లామి హింద్ ప్రెసిడెంట్ నాజీమోద్దీన్ ఘోరీ, సెక్రటరీ ఎండీ మొయినోద్దీన్ చేతుల మీదుగా ఐటా జహీరాబాద్ యూనిట్ అధ్యక్షులు ఎండీ. ఖాజా మొయినొద్దీన్, జనరల్ సెక్రటరీ సయ్యద్ హాఫీజ్ అలీ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ వారికి క్యాలెండర్ & డైరీ లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ ప్రెసిడెంట్ నాజీమోద్దీన్ ఘోరీ మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మనల్ని మనం నవీకరించుకుంటూ, సమాజంలో 4వ స్తంభం గా మీడియా తన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తే సమాజంలో మంచి మార్పును మనం చూడవచ్చన్నారు. అనంతరం వారు జమాతే ఇ ఇస్లామీ హింద్ దాని లక్ష్యాన్ని వివరించారు. జమాతే ఇ ఇస్లామీ అనేది మత స్థాపనను సమర్థించే వ్యవస్థీకృత మేధోపరమైన మరియు ప్రవచనాత్మక ఉద్యమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముహమ్మద్ రహమతుల్లా (మిన్హాజ్ ), ఉర్దూ ప్రెస్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్, జర్నలిస్టులు ముహమ్మద్ షంసుద్దీన్, మెహబూబ్ ఘోరి, ఇజాజ్ పాషా, సయ్యద్ అక్రమ్ పటేల్, ముహమ్మద్ యూసుఫ్, ముహమ్మద్ మోబిన్, అక్తర్ హుస్సేన్, రహీమ్ ఘోరీ, గౌసుద్దీన్ నిజామి, వసీం ఘోరీ, ముహమ్మద్ జాహిద్, అఫ్సర్ బేగ్, నిసార్ అహ్మద్, ముహమ్మద్ ముబీన్, ముహమ్మద్ ఫయాజ్,ముహమ్మద్ అహ్మద్, నెమతుల్లా, అబ్దుల్ కరీం, స్థానిక కౌన్సిల్ సభ్యులు ముహమ్మద్ ఇర్షాద్, ముహమ్మద్ రవూఫ్, అబ్దుల్ హామీద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ సంస్కృతి ఔన్నత్యం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటుంది

- ఆశ్రమ అభివృద్ధికి, రోడ్ సౌకర్యం మంజూరుకి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 15:**
ఆదిలాబాద్ లోని అడనేశ్వర సేవాశ్రమంలో 38వ మహా సమాధి దినోత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నడుమ జరిపారు. గత వారం రోజులుగా శ్రీ సద్గురు అడనేశ్వర్ గ్రంథ సప్తాహ జరుపుతున్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం సద్గురు అడనేశ్వర మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసి మహా హారతి అందచేశారు. భారత దేశ సంస్కృతి ఔన్నత్యం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. ఆశ్రమ అభివృద్ధికి, రోడ్ సౌకర్యం మంజూరుకి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు రవి. ఆకుల ప్రవీణ్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏ సి బి దాడులు



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 15:**
5 వేల రూపాయల లంచం తీసుకుంటూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవి ని ఏ సి బి అధికారులు పట్టుకున్నారు, కాగా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకె విష్ణు తన భూమి మార్ట్ గేజ్ కోసం ఇటీవల సబ్ రిజిస్ట్రార్ అసీఫొద్దీన్ ను సంప్రదించాడు. దీంతో భూమి మార్టేజ్ చేసేందుకు 10 వేల రూపాయలు ఇవ్వాలని రవి డిమాండ్ చేయగా చివరకు రూ. 5 వేలు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది.ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవికి 5000 రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని సబ్ రిజిస్టార్ అసీఫోద్దీన్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రవి తో డాక్యుమెంట్ రైటర్ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కోవాల్సిందే

- కూనంనేని క్వాష్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**
కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావుకు సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. తనపై దాఖలు అయిన పిటిషన్‌ను కొట్టి వేయాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కూనంనేని సాంబశివరావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలంటూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరాకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఏడాది చివరిలో జరిగాయి. సమయంలో ఫారం 26 ఎన్నికల అఫిడవిట్‌లో సమగ్ర వివరాలు వెల్లడించలేదంటూ కొత్తగూడెంకు చెందిన నందూలాల్ అగర్వాల్ ఆరోపించారుర. ఆ క్రమంలో కూనంనేని ఎన్నికను సవాల్ చేస్తూ.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిట్నరింగ్ అధికారికి సమర్పించిన ఫారం 26 అఫిడవిట్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కూనంనేని సాంబశివరావు.. తన భార్య పేరు పేర్కొనలేదన్నారు. అలాగే లైసెన్స్‌డ్ నోటరీతో అఫిడవిట్ రూపొందించలేదంటూ తన దాఖలు చేసిన పిటిషన్‌లో నందూలాల్ అగర్వాల్ స్పష్టం చేశారు. అయితే నందూలాల్ వేసిన పిటిషన్‌ను క్వాష్ చేయాలంటూ తొలుత తెలంగాణ హైకోర్టును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశ్రయించారు. కానీ నందులాల్ పిటిషన్‌ను క్వాస్ చేయడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో కూనంనేని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ సైతం సుప్రీంకోర్టు తాజా తీర్పుతో కూనంనేని సాంబశివరావుకు గట్టి షాక్ తగిలినట్లు అయింది.

# బెల్లూరి అయ్యప్ప స్వామీ ఆలయంను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 15:**
మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణ సమీపంలోని బెల్లూరి అయ్యప్ప స్వామీ ఆలయంను ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని పలు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.





# బిజెపి పోరాటాలకు కదిలిన అధికార యంత్రాంగం...
## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం....

- పనులు ప్రారంభించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన మేకల ప్రభాకర్ యాదవ్...

**గంగాధర మండలం వెలుతురు జనవరి 15:**
కొత్తపల్లి హవేలీ నుండి వయా షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనులకు మోక్షం లభించింది. లోగడ ఇట్టి రోడ్డు నిర్మాణం పనుల కోసం రామడుగు బిజెపి మండల శాఖ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టి, ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఇక్కడ జటిలంగా మారిన రహదారి సమస్యను ప్రభుత్వం, అధికారుల దృష్టికి బిజెపి తీసుకువెళ్లి సక్సెస్ సాధించింది. బుధవారం రోజున రహదారి నిర్మాణ పనులను అధికారులు ప్రారంభించారు. రహదారి పనులను స్థానిక బిజెపి శ్రేణులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన అధికారులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

- పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు
- ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్,జనవరి15( వెలుతురు):**
ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంభమైన 'మహా కుంభమేళా' కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలు ఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని డమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు. మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించిన సాధువులు, భక్తులకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు విజయవంతం గా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న యంత్రాంగానికి కృతజ్ఞతలు చెప్పారు. అయితే, మహా కుంభమేళా ఏర్పాట్లపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పెదవి విరిచారు. భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు. తాగునీరు, ఆహారం, వసతి వంటి కనీస సౌకర్యాల కోసం భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

# అక్రమార్కులకు అరదండాలు తప్పవు

- ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది జైలుకు
- రెడ్‌బుక్ తనపని తాను చేసుకుంటోంది
- చంద్రగిరి ముఖ్య నేతలతో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు




**తిరుపతి,జనవరి15( వెలుతురు):**
రెడ్‌బుక్ మేరకు అక్రమార్కులపై చర్యలు తప్పవని పండుగ వేళ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలా మంది త్వరలోనే జైలుకు వెళ్తారని నారా లోకేష్ సంచలన కామెంటగ్స్ చేశారు. ఇందులో ఎలాంటి డౌట్ లేదని ఉద్ఘాటించారు మంత్రి. రెడ్ బుక్‌ను మర్చిపోలేదని, తన పని చేసుకుపోతోందని వ్యాఖ్యానించారు. బుధవారం నాడు చంద్రగిరి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్.. త్వరలోనే బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మిస్తా మన్నారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫీడ్ బ్యాక్ తీసుకుని కష్టపడిన వారికి గుర్తింపునిస్తామన్నారు. ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తామన్నారు. పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తానని లోకేష్ చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి లోకేష్.. ఇలా తన చుట్టూ తిరగడం వల్ల పదవులు రావని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయన్నారు. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. టర్మ్ లిమిట్స్ ఉండాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను 3వసారి కొనసాగుతున్నానని లోకేష్ గుర్తు చేశారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలని.. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుందన్నారు. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చామని లోకేష్ తెలిపారు. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుం టామన్నారు. 994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి అని.. ఈ సారి మాత్రం భారీ మెజారిటీతో గెలిచామని పార్టీ శ్రేణులను అభినందించారు మంత్రి లోకేష్. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. యువగళం, నిజం గెలవాలి



కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేని విధంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. భారీ మెజారిటీతో గెలిచాం కదా అని తప్పులు చేయొద్దని పార్టీ కేడర్‌కు లోకేష్ హితవు చెప్పారు. 'మనమంతా ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.'యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పు చేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపెట్టొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్టాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేస్తాం. ఎఎంసిలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం. పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం.' అని పార్టీ శ్రేణులకు మంత్రి లోకేష్ చెప్పారు.

## కమ్మని విందుల కనుమ పండుగ

● ఎక్స్ వేదికగా బాబు శుభాకాంక్షలు



**అమరావతి,జనవరి15( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కమ్మని విందుల కనుమ పండుగ అందరి కుటుంబంలో సంతోషం నింపాలని ఆకాంక్షించారు. రైతుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని ఈ పర్వదినం మనకు బోధిస్తుందని చెప్పారు. కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనదని పేర్కొన్నారు. ఆ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వివరించారు. తెలుగు ప్రజలకు ఏపీ మంత్రి లోకేశ్ కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ అన్నదాతలకు అత్యంత ప్రీతిపాత్రమైందని చెప్పారు. 'రైతన్నలు ఏడాది పొడవునా తమ కష్టంలో పాలుపంచుకునే పశువులను పూజించే పర్వదినమని ఇది. అన్నదాతల ఇల్లు ధాన్యరాశులతో నిండుగా, పాడిపంటలతో పచ్చగా.. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. కనుమ.. అన్ని ప్రయత్నాల్లో విజయాన్ని, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## ప్రజాధనంతో సైకిల్ ట్రాక్‌లా

● పిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు) :**
ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బుతో దేశం అంతా సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని పిటిషన్ వేసిన వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖజానా నుంచి వచ్చే డబ్బును పేదలకు ఇళ్లు, ఆరోగ్యం, విద్యా మొదలైన సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలా లేక దేశంలో సైకిల్ ట్రాక్‌లు వేయడానికి ఉపయోగించాలా అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. అనేక నగరాల్లో పేద ప్రజలు సరైన నివాసాలు లేక మురికి వాడల్లో నివసిస్తున్నారని.. వారికి సరైన ఆరోగ్య, విద్యా సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేసింది. దేశ ప్రజల సమస్యలు వదిలేసి సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మీ ఆలోచన చాలా గొప్పదని చురకలు అంటించింది. పిటిషనర్ తరపున న్యాయవాది మాట్లాడుతూ ఎంపిక చేసిన నగరాలు, పట్టణాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించే అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్కీమ్‌ను ప్రస్తావించారు. దీని కింద అనేక రాష్ట్రాల్లో సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. చలి కాలంలో విపరీతమైన మంచు, వాయుకాలుష్యం వల్ల దేశ రాజధానిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. సైకిల్ ట్రాక్‌లు నిర్మించడం వల్ల వాటిని కొంత మేరకు నివారించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిటిషనర్ కోరిన విధంగా ప్రభుత్వాలు చేస్తాయని అనుకోవడం అతడి పగటి కలే అవుతుందని పేర్కొంటూ.. న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.


## రాజధాని ప్రాంత రైతుల సంక్రాంతి సంబరాలు

**గుంటూరు,జనవరి15( వెలుతురు):**
రాజధాని ప్రాంత అసైన్డ్ రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూసిన అసైన్డ్ రైతులకు కౌలు సొమ్ము చేతికి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బుధవారం రాయపూడిలో అమరావతి దళిత బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య, మరికొందరు అసైన్డ్ రైతులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వం కౌలు చెల్లించి దళిత, ఇతర పేద వర్గాలకు చెందిన అసైన్డ్ రైతుల కుటుంబాలలో పండుగ తెచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. తుళ్లూరులోని టిడిపి కార్యాలయంలోనూ సిఎం, డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచుకున్నారు. అమరావతి రైతు జెఎసి నాయకులు కాటా అప్పారావు, రైతులు, మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమలలో విషాద ఘటన

● మూడో అంతస్థుపై నుంచి పడి బాలుడు మృతి

**తిరుపతి,జనవరి15( వెలుతురు):**



శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో మరో ఘోరం జరిగింది. తిరుమల ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న యాత్రికుల వసతిగృహ సముదాయం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తూ పడి మూడేళ్ల బాలుడు మృతిచెందాడు. కడప చిన్నచౌక్ ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు , కృష్ణవేణి దంపతులు తమ ఇద్దరు కుమారులతో కలిసి శ్రీవారి దర్శనార్థం జనవరి 13న తిరుపతికి చేరుకున్నారు. ఈనెల 14న స్వామివారి దర్శనానికి సంబంధించిన టోకెన్లను తిరుపతిలో ఈనెల 16వ తేదీకి కేటాయించారు. ఇవాళ(బుధవారం) ఉదయం తిరుమల చేరుకున్న ఆ కుటుంబం.. పద్మనాభ నిలయంలో లాకర్ పొందారు. అనంతరం వరాహస్వామిని దర్శించుకుని తిరిగి మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పద్మనాభ నిలయానికి చేరుకున్నారు. అయితే సాయంత్రం 5 గంటలకు అన్నతో కలిసి సరదాగా ఆడుకుంటున్న చిన్నారి సాత్విక్ శ్రీనివాసరాజు ప్రమాదవశాత్తూ రెండో అంతస్తు పైనుంచి పడిపోయాడు. అంత ఎత్తు నుంచి పడడంతో బాలుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో తల్లిదండ్రులు గాయపడిన కుమారుడిని హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స చేస్తుండగానే చిన్నారి సాత్విక్ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో శ్రీనివాస్, కృష్ణవేణి దంపతులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు ఇక తిరిగి రాడని తెలిసి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, జనవరి 8న రాత్రి జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రాణం పోవడంతో తిరుమల ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

● ఘనంగా స్వాగతంపలికిన ప్రవాస భారతీయులు





**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**
సౌదీ అరేబియాలో భారతీయులు అందులో తెలుగు ప్రవాసీయులు కేవలం ఉపాధికి మాత్రమే పరిమితం కాకుండ వాణిజ్య, పరిశ్రమ రంగాలలో కూడా ఎదుగుతుండడం ఎంతో సంతోషం అని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. కుటుంబ సమేతంగా న్యూఢిల్లీలో సంక్రాంతి పండుగ జరుపుకోంటున్న తనను.. ప్రధాని నరేంద్ర మోదీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్ తో కలిసి తన ఇంటికు వచ్చి పండుగ జరుపుకోన్న తర్వాత భారత-సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ముఖ్యమని చెప్పారని అన్నారు. రియాధ్ లో ప్రవాసీయులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పండుగ మధ్యలో తాను సౌదీకి రావాల్సి వచ్చిందన్నారు. అయితే, మిగిలిన సంక్రాంతిని తోటి తెలుగు వారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంక్రాంతి మధ్యలో సౌదీ అరేబియా వెళ్లారు. ఖనిజ భవిష్యత్తుపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా లోని తెలుగు ప్రవాసీ సమాజం కిషన్ రెడ్డికి నీరాజనం పలికింది. సౌదీలోని ప్రముఖ తెలుగు ప్రవాసీ సంఘం సాటా సెంట్రల్ ప్రతినిధులు రంజీత్, ముజ్జమ్మిల్, సుచరిత, ఆనందరాజు, పోకూరి ఆనంద్, శివారెడ్డి, సత్తిబాబులతో పాటు తెలుగు కళా క్షేత్రం అధ్యక్షులు రేవల్ అంథోని, విజయ చౌదరి, తెలుగు అసోసియెషన్ ఆఫ్ సౌదీ అరేబియా (తాసా) అధ్యక్షుడు స్వర్ణ తిరుపతి స్వామి, ఉర్దూ టోస్ట్ మాస్టార్స్ ప్రతినిధులు మోబీన్, వాసిఫ్ హైదరాబాద్ నగరానికి చెందిన ప్రవాసీ ప్రముఖలు సుల్తాన్ మజ్హరోద్దీన్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. 20 నిమిషాల పాటు ప్రసంగించి మంత్రి వెళ్ళిపోతారని నిర్వహకులు ప్రకటించినా తెలుగు వారి అప్యాయతతో రెండు గంటల పాటు కిషన్ రెడ్డి అందరితో కలిసి మెలిసి గడిపారు. తొలిసారి తెలుగు రాష్టాలకు చెందిన ఒక కేంద్ర మంత్రి సౌదీకు వచ్చి ఆత్మీయంగా గడపడం అనందం కల్గించిందని అనేక మంది తెలుగు ప్రవాసీయులు ఈ సందర్భంగా పెర్కోన్నారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ ఎంబసీ సౌజన్యంతో రియాధ్ లోని హైదరాబాద్ నగరానికి చెందిన వ్యాపారవేత్త మోహమ్మద్ నయీమోద్దీన్ నిర్వహించారు.

# కెటిఆర్ క్వాష్ పిటిషన్‌పై తప్పుడు ప్రచారం

● కాంగ్రెస్ నేతల తీరుపై బిఆర్ఎస్ ఆగ్రహం



**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తుందంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై జరిగిన విచారణపై కాంగ్రెస్ నేతలు, కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. క్వాష్ పిటిషన్‌పై ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. సుప్రీం సూచన మేరకు వెంటనే కేటీఆర్ లీగల్ టీమ్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకుంది. అక్రమ కేసులను న్యాయబద్ధంగానే ఎదుర్కొంటామని కేటీఆర్ చెప్పారు. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్వాష్ పిటిషన్ వేసే నాటికి ఎఫ్ఐఆర్ దశలోనే ఫార్ములా ఈ కార్ కేసు ఉంది. సుప్రీంలో విచారణకు ముందే ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించారు. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విషయాలను న్యాయస్థానం దృష్టికి కేటీఆర్ లీగల్ టీమ్ తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు సూచన మేరకు కేటీఆర్ లాయర్లు పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు, గుంపు మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. కేటీఆర్‌కు ఎదురుదెబ్బ అంటూ దిక్కుమాలిన వ్యాఖ్యానాలు చేస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసులో తమ అప్పీల్‌ను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెనక్కి తీసుకున్నారు. సోనియా, రాహుల్‌కు కూడా ఎదురుదెబ్బ తగిలినట్టేనా..? చరిత్రను కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదు అని కేటీఆర్ అడ్వకేట్ మోహిత్ రావు స్పష్టం చేశారు. మా లీగల్ ఒపీనియర్ ప్రకారం కేసు విత్ డ్రా చేసుకున్నాం. ఈ కేసుకు సంబంధించి ఏ కోర్టులోనైనా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నవి ప్రొసీజర్‌లోని ఇరెగ్యులారిటీకి సంబంధించిన అంశాలు. ఫార్ములా ఈ కార్ కేసు విషయమైన సుప్రీంకోర్టులో కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లే ధర్మాసనం విచారణ జరిపింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై ఆర్యమా సుందరం, సిద్ధార్థ దవేలు వాదనలు వినిపించారు. ఈ కేసులో సెక్షన్ 13.1ఏ సీపీ యాక్ట్ వర్తించదని వాదనలు వినిపించాం అని మోహిత్ రావు పేర్కొన్నారు. క్వాష్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు : న్యాయవాది సోమ భరత్ ÷-రపంచం మొత్తంలో 9 నగరాల్లోనే ఫార్ములా ఈ రేసు జరుగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌కు ఫార్ములా ఈ రేసును రప్పించి.. కేటీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హైదరాబాద్ ప్రతిష్ట పెంచేందుకే ఫార్ములా ఈ రేసు నిర్వహించారు. రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై బూటకపు కేసు పెట్టారు. కేటీఆర్ ఎప్పుడూ విచారణను వ్యతిరేకించలేదు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని కేటీఆర్ ఎప్పుడూ చెబుతుంటారు. ఫార్ములా కేసులో క్రిమినల్ ఆధారాలు లేవని కోర్టు నమ్మింది. క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు. అబద్దాలు, అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. సోనియా, రాహుల్‌లో నేషనల్ హెరాల్డ్ కేసు అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్న సందర్భం ఉంది. సుప్రీంకోర్టు చెప్పినందుకే కేటీఆర్ క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకున్నారు. మీడియా అనేది ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి. విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ చెప్పారని న్యాయవాది సోమ భరత్ తెలిపారు.

# ఎపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

● ఇందిరాభవన్‌లో వైఎస్ పాదయాత్ర ఫోటోలు
● ఎంతగానో ఆకట్టుకున్నాయని షర్మిల పోస్ట్



**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించు కున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. ఈ వేడుకలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఏపీకి చెందిన పలువురు నేతలు సైతం హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి సుమారు 400 మంది ఆహ్వానితులు వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, ఆరు అంతస్తులో ఆధునిక సౌకర్యాలతో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని నిర్మించారు.

## మహారాష్ట్రలోని పుణె సిటీలో రోబోటిక్ డాగ్స్‌తో చేసిన మార్చ్‌పాస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 15 ( వెలుతురు):**
భారత 77వ సైనిక దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని పుణె సిటీలో నిర్వహించిన ఆర్మీ పరేడ్‌లో రోబోటిక్ డాగ్స్‌తో చేసిన మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. పుణెలోని బాంబే ఇంజినీరింగ్ గ్రూప్‌కు చెందిన పరేడ్ మైదానంలో ఈ మార్చ్ ఫాస్ట్ జరిగింది. భారత సైన్యానికి చెందిన ప్రత్యేక టీమ్ ఈ మార్చ్‌పాస్ట్ నిర్వహించింది. ఈ టీమ్‌లోని సైనికులు నాలుగు పాదాలతో కూడిన 8 రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో ఈ రోబోలు క్రమశిక్షణతో ముందుకు సాగుతుండగా వాటి వెనుకే సైనికులు నడిచారు. రోబోల నడక శైలి వీక్షకులను ఆకట్టుకుంది. నాలుగు పాదాలతో కూడిన ఈ రోబోలను భారత సైన్యం అత్యాధునిక సాంకేతికతతో తయారు చేయించింది. రక్షణ రంగ



పరిశీలకులు వీటిని సాంకేతికతను సంతరించుకున్న కుక్కలు అని అంటున్నారు. ఈ రోబోలను ఢిల్లీకి చెందిన ఏరోఆర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తయారు చేసింది. అందువల్ల వీటికి 'ఆర్క్‌వీ మ్యూల్' అని పేరుపెట్టారు. ఇప్పటివరకు ఏరోఆర్క్ కంపెనీ నుంచి భారత సైన్యం దాదాపు 100 రోబోలను కొనుగోలు చేసింది. ఈ రోబోలకు పెట్టిన పేరులోని అనే పదానికి సవివర అర్థం 'మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్'. ఈ రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేయవచ్చు. స్వయం ప్రతిపత్తితోనూ ఇవి పనిచేయగలవు. పెరీమీటర్లు, సైనిక పహారా, రసాయన సంబంధిత ప్రమాదాలు, బయోలాజికల్ దాడులు, న్యూక్లియర్ పదార్థాల పేలుళ్లు సంభవించినప్పుడు ఆర్క్‌వీ మ్యూల్ రోబోలను మోహరిస్తారు. బాంబులను నిర్వీర్యం చేసేందుకు సైతం వీటిని వినియోగిస్తారు. ఆర్క్‌వీ మ్యూల్ రోబోలో ప్రధానంగా ఐదు భాగాలు ఉన్నాయి. ఈ రోబోలోని కంప్యూట్ బాక్స్ అనే భాగం రోబోకు మెదడులా సాయం చేస్తుంది. ఈ రోబోలో ఒక బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే రోబో 20 గంటలపాటు పనిచేస్తుంది. రోబో తల వెనుక భాగంలో సెన్సార్స్ ఉంటాయి. వీటి సాయంతో పరిసరాల్లో ఏమేం ఉన్నాయనేది రోబో చూస్తుంది. కాళ్ల సాయంతో రోబో నడకను సాగిస్తుంది. సెకనుకు 3 మీటర్ల వేగంతో ఇవి నడవగలవు. ఈ రోబో బరువు 51 కేజీలు ఉంటుంది.

## విద్యామండలి కీలక ప్రకటన విడుదల

- టీజీ ఎప్‌సెట్ పరీక్షలకు తేదీలు ఖరారు, మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 15 ( వెలుతురు):**
తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది. బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్‌ఎల్‌ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

## నిజామాబాద్‌లో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు

**నిజామాబాద్,జనవరి 15 ( వెలుతురు):**
నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలవడం స్థానికంగా కలకలం రేపింది. ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వాల్ పోస్టర్లలో ప్రస్తావిస్తూ ఓటర్లు నిలదీశారు. రూపాయికి వైద్యం ఎక్కడ? యువతకు ఉపాధి ఎక్కడ?, నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు ఇల్లు ఎక్కడ? అంటూ నిలదీశారు. ఆర్మూర్ నియోజకర్గంతోపాటు నందిపేట్ మండలంలో సైతం పోస్టర్లు అంటించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## నిషేధించినా ఆగని చైనా మంజా విక్రయాలు

- చైనా మాంజాతో ఇద్దరికి తీవ్ర గాయాలు
- ఆసుపత్రికి తరలింపు

**హైదరాబాద్,జనవరి 15 ( వెలుతురు):**
సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం నిషేధించినా, పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసినా కొందరిలో మార్పు రావడం లేదు. చైనా మాంజా కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది. కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్రగాయాలపాలవుతున్నారు. తాజాగా కామారెడ్డిలోని రామారెడ్డిలో బైక్‌పై వెళ్తున్న జావెద్ అనే వ్యక్తి గొంతుకు చైనా మాంజా తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జావెద్ సైలన్ బాబా కాలనీకి చెందిన వాసిగా గుర్తించారు. మరో ఘటనలో హైదరాబాదర్‌లోని నారాయణగూడ పీఎస్ లిమిట్స్‌లో మరో ప్రమాదం చోటు చేసుకుంది. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్‌గా పని చేస్తున్న శివరాజ్ విధులు ముగించుకొని నారాయణగూడ ఫ్లైఓవర్ నుంచి దిగుతుండగా చైనా మాంజా మెడకు చుట్టుకుకోవడంతో కొంత మేర చర్మం చీలిపోయింది. క్షతగాత్రుడిని చికిత్స కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

## తిరుమలలో నకిలీ 300 దర్శన టిక్కెట్ల విక్రయం

- నిఘా వేసి పట్టుకున్న టిటిడి విజిలెన్స్ విభాగం



**తిరుమల,జనవరి15( వెలుతురు):**
రూ.300 నకిలీ ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లతో భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొందరు దళారులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. అనుమానం వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను నిలిపివేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విచారణలో మరో ఐదుగురు నిందితులను అధికారులు గుర్తించారు. వారిలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కౌంటర్ ఉద్యోగి లక్ష్మీపతి, అగ్నిమాపక శాఖ సిబ్బంది మణికంఠ, భానుప్రకాశ్, ట్యాక్సీ డ్రైవర్లు శశి, జగదీశ్ ఉన్నారు. లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు గుర్తించారు. మణికంఠ సాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నారని.. ట్యాక్సీ డ్రైవర్లు శశి (తిరుపతి), జగదీశ్ (చెన్నై) ద్వారా భక్తులకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తేల్చారు. హైదరాబాద్, ప్రొద్దుటూరు, బెంగళూరుకు చెందిన 11 మంది భక్తుల నుంచి రూ.19వేలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులను తితిదే విజిలెన్స్ అధికారులు, వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

## ఉత్సాహంగా పశువుల పండగా

- పశువులు అలంకరణను వీక్షించిన ప్రజలు

**తిరుపతి,జనవరి15( వెలుతురు):**
తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలో కనుమ పండుగను పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన పశువుల పండగ ఉత్సాహంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున హాజరైన యువకులు.. కోడెలకు కట్టిన పలకలను సొంతం చేసుకునేందుకు పోటీపడ్డారు. అందంగా అలంకరించిన పశువుల కొమ్ములకు బహుమతులు, అభిమాన నేతలు, హీరోల ఫొటోలతో పలకలు కట్టిన రైతులు.. వాటిని పోటీకి వదిలారు. పశువులను పట్టుకునే యువకులకు యజమానులు భారీగా బహుమతులు ప్రకటించడంతో యువత తీవ్రంగా పోటీపడ్డారు. ఈ క్రమంలో కొందరికి గాయాలయ్యాయి. గాయాలవుతున్నా లెక్క చేయకుండా యువకులు పశువుల పండగలో పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ కాదు..బి ఆర్‌ఎస్‌ఎస్

- గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**
బీఆర్‌ఎస్ కాదని, అది బీఆర్‌ఎస్‌ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్‌ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్‌ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్య్ర విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్య్ర సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

- కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి



**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది. అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇఢ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న అఃఎ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇఢ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

## దిగజారి మాట్లాడుతారని ఊహించలేదు

- ఎంపి ధర్మపురి వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల అభ్యంతరం
- బహిరంగ లేఖ రాసిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**
నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై ఎంపి అర్వింద్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ.. కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపూరి అరవింద్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్పందించారు. ఆ క్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాకుండా.. ఒక రైతుగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా.. పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేశానని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం... ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానివని స్పష్టం చేశారు.

## లోకేశ్‌తో మంచు మనోజ్ భేటీ

- కాలేజీ గలాట తరవాత నారావారి పల్లికి చేరిక

**తిరుపతి,జనవరి15( వెలుతురు):**
ఏపీ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. బుధవారం నారావారిప్లలెకు చేరుకున్న మనోజ్.. మంత్రి లోకేష్‌తో సమావేశం అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు వీరి సమావేశం సాగింది. అయితే వీరి ఇద్దరి భేటీలో ఆస్తి వివాదం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తిరుపతిలో మోహన్‌బాబుకు చెందిన కళాశాల వద్ద నిన్న వందలాదిగా ఫ్లెక్సీలను మంచు మనోజ్ ఏర్పాటు చేశారు. అయితే ఈరోజు ఉదయానికల్లా వాటిని కొందరు బౌన్సర్లు తొలగించేశారు. మీడియాకు సమాచారం ఇచ్చి మరీ మంచు మనోజ్ కళాశాలకు వచ్చారు. కానీ మనోజ్ కళాశాలకు రాకుండా ఇప్పటికే కోర్టు నుంచి మోహన్ బాబు కుటుంబం ఇంజక్షన్ తీసుకుంది. దీంతో కాలేజ్‌కు వద్దకు వచ్చిన మనోజ్‌ను పోలీసులు అడ్డుకుని.. ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న విషయాన్ని తెలియజేశారు. కాలేజ్‌కు సంబంధించి నాలుగు గేట్ల వద్దకు మనోజ్ చేరుకుని అక్కడి పోలీసులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. మనోజ్‌తో పాటు భార్య మౌనిక కూడా కాలేజ్‌కు వచ్చారు. ఆ వ్యవహారాన్ని మొత్తం వీడియో తీశారు మనోజ్ ప్రైవేట్ సెక్యూరిటీ. అనంతరం మోహన్ బాబు కళాశాల దగ్గర్లోనే నారావారిపల్లి ఉండటంతో.. కళాశాల వద్ద నుంచి నారావారిప్లలెకు వచ్చి 45 నిమిషాలు లోకేష్‌తో గడిపారు మనోజ్ దంపతులు. కళాశాల వద్ద చంద్రబాబుతో మోహన్ బాబు తీసుకున్న ఫోటోలు, నారా లోకేష్‌తో విష్ణు తీసుకున్న ఫోటోలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నారా కుటుంబంతో తన సన్నిహిత్యాన్ని తెలిపేందుకు లోకేష్‌ను మనోజ్ కలిసినట్లు తెలుస్తోంది. అయితే నారా లోకేష్‌తో గడిపినప్పటి ఎటువంటి ఆస్తుల వివాదం చర్చకు రానట్లు తెలుస్తోంది. ఆస్తులు వివాదం పూర్తిగా వ్యక్తిగతం అయిన నేపథ్యంలో ఏ వర్గం వైపు లేకుండా నారా కుటుంబం వ్యవహరిస్తున్నట్లు సమాచారం.




## టెకీ ప్రాణాలమీదకు తెచ్చిన చైనా మంజా

- సకాలంలో ఆస్పత్రికి తరలించడంతో తప్పిన ప్రాణాపాయం

**హైదరాబాద్,జనవరి15( వెలుతురు):**
గాలి పటాల పండుగ ఏమోకానీ.. చైనా మాంజా దారం ప్రాణాలు తీస్తోంది. గాల్లోకి ఎగిరిన గాలి పటాలు.. కిందకు దిగిన తర్వాత.. వాటికి ఉన్న చైనా దారాలు జనం గొంతులు కోస్తున్నాయి. నిన్నటికి నిన్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రాణాల మీదకు తెచ్చిన చైనా మాంజా.. ఇప్పుడు ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి గొంతును కోశాయి. హైదరాబాద్ సిటీలో కుషాయిగూడ నాగార్జున కాలనీకి చెందిన 29 ఏళ్ల సాయి వర్ధన్ సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇంటి నుంచి బైక్ పై ఆఫీసుకు బయలుదేరిన సాయివర్ధన్.. ఉప్పల్ మెట్రోస్టేషన్ దగ్గరకు రాగానే తన మెడకు చైనా మాంజా తగిలింది. బైక్ పై వెళుతుండటంతో.. మాంజా దెబ్బకు గొంతు కోసుకుపోయింది. ఆ వెంటనే కింద పడిపోయాడు. స్థానికులు వెంటనే గమనించి.. దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేసిన డాక్టర్లు.. గొంతుకు కుట్లు వేశారు. పెద్ద ప్రమాదం తప్పిందని చెబుతున్నారు డాక్టర్లు. ఇంకొంచెం బలంగా మాంజా తగిలినా ప్రాణాలకే ముప్పు ఉండేదని స్పష్టం చేశారు. చైనా మాంజా అమ్మకాలపై నిషేదం ఉన్నా.. అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.. కొనుగోళ్లు తగ్గటం లేదు అనటానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికే వందల సంఖ్యలో పోలీసులు కేసులు నమోదు చేసినా.. ప్రతిఏటా ఈ చైనా మాంజా పీడ మాత్రం పోవటం లేదు. చైనా మాంజా అమ్మకాలు సాగించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటేకానీ ఇలాంటి ప్రమాదాలకు ఫుల్ స్టాప్ పెట్టలేం.

## కేరళ విపత్తులపై సర్కార్ కీలక నిర్ణయం

**కేరళ, జనవరి 15 ( వెలుతురు):**
కేరళలోని వయనాడ్‌లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్‌ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది. కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

## కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం

- కుటుంబ సమేతంగా వచ్చిన రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**
ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. గురు, శుక్రవారం రెండ్రోజులపాటు ఢిల్లీలోనే ఉంటారు. అనంతరం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళతారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపై వారితో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి వారితో మాట్లాడనున్నారు. కేంద్రమంత్రులను కలిసే సమయంలో సీఎం వెంట ఆయా శాఖల రాష్ట్ర మంత్రులు ఉంటారు. అనంతరం గురువారం రాత్రి ఢిల్లీ నుంచి సింగపూర్ పర్యటనకు రేవంత్ రెడ్డి వెళతారు. సింగపూర్‌కు చేరుకున్న తర్వాత రేవంత్ బృందం శుక్రవారం అక్కడ జరిగే బిజినెస్ మీట్‌లో పాల్గొంటారు. పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అవుతారు.

## నాచారం సురానా వైర్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

- తప్పిన ప్రాణాపాయం




**హైదరాబాద్,జనవరి15 వెలుతురు):**
హైడాబాద్ నాచారం పీఎస్ పరిధిలో అగ్నిప్రమాదం జరిగింది. సురానా వైర్స్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే అప్రమత్తమైంది. సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుంది. దీంతో మంటలు అదుపులోకి వచ్చాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఇటీవల పరిశ్రమల్లో జరుగుతున్న అగ్నిప్రమాదాలతో భారీగా ఆస్తినష్టం సంభవిస్తుండడంతో పాటు ప్రాణనష్టం కూడా అధికంగానే ఉంటుంది. యాజమాన్యాలు నిబంధనలు పాటించకపోవడం.. భద్రతాప్రమాణాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ఇందుకు కారణం. పారిశ్రామిక వాడలు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారాయి. ఆయా పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాలతోపాటు బీహార్, గుజరాత్, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. ముఖ్యంగా పటాన్‌చెరు, జిన్నారం, ఐడీఏ బొల్లారం, కంది, హత్నూర, సదాశివపేట తదితర మండలాల్లో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈ కంపెనీల్లో తరచూ అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు జరుగుతున్నాయి. దీంతో కార్మికుల భద్రత సవాలుగా మారుతోంది.

## చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట

- గత ప్రభుత్వ..బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ÷ల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది వెల్లడించారు. 2023 నవంబర్‌లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను రద్దు చేయాలంటూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఈరోజు ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఈ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని జర్నలిస్టు ఇంప్లీడ్ పిటిషన్ వేయగా.. దాన్ని కొట్టివేస్తూ జర్నలిస్టుపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఈ కేసుకు మీకు సంబంధం ఏంటి... మీరెందుకు ఇందులో జోక్యం చేసుకున్నారు' అంటూ జర్నలిస్టును కోర్టు మందలించింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ బెయిల్‌ను రద్దు చేసేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కాగా.. ఏపీ స్కిల్ కేసుకు సంబంధించి గత ప్రభుత్వం మాజీ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు కూడా పంపించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి గతంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరుగాయి. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగిందని అప్పటి సర్కార్ పేర్కొనలేదు. కావాలని కుట్ర పూరితంగా రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అవినీతి కేసును మోపింది. అక్రమ కేసును పెట్టి మరీ చంద్రబాబును జైలుకు తరలించారు. ఇదే పిటిషన్‌ను విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది.

# గగ్గోలు పెడితే..అబద్ధాలు నిజాలు కావు !

**సిరిసిల్ల జనవరి15( వెలుతురు):**
తప్పు చేయలేదు..కానీ వేలకోట్ల ఆస్తులు మాత్రం సమకూరాయి. భూములన్నీ హాంఫట్ అయ్యాయి. ధరణి పేరుతో పేదలను జలగల్లా పీల్చారు. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేశారు. సిరిసిల్లలో 2500 ఎకరాల ప్రభుత్వ భూమి అనుయాయులకు అప్పనంగా కట్టబెట్టారు. ఇదంతా యువరాజా వారు కెటిఆర్ అవినీతిపై పుంఖానుపుంఖాలుగా వస్తున్న ఆరోపణలు. చెల్లెలు కవితమ్మ కూడా అవినీతి చేయలేదు. కానీ లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుని జెయిల్‌కు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. చూస్తుండగానే కాళ్లకుచెప్పులు లేని వారు కోట్లకు పడగలెత్తారు. తెలంగాణలో వీరి కుటుంబం కోట్లకు పడగలెత్తింది. దీనికి సమాధానం లేదు. ఇప్పుడు ఫార్ములా-ఇ రేస్ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ పవర్‌ఫుల్ యాక్షన్ మూవీని తలపిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా-ఈ రేస్ కేసు రచ్చ రేపుతోంది. ఫార్ములా-ఈ రేస్ కేసులో పైసావంతు కూడా అవినీతి జరగేలదని కెటిఆర్ వాదిస్తున్నారు. 55 కోట్లు మాత్రం ఇచ్చేశానంటున్నాడు. ఓ మంత్రిగా, ఎవరి అనుమతి లేకుండా ఇంత పెద్దమొత్తంలో డబ్బులు ఎందుకు దాటవేశారన్నదానికి సమాధానం చెప్పడం లేదు. అవినీతి జరరగలేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని, వెయ్యి కేసులు పెట్టినా భయపడేది లేదన్న వాదనతో కెటిఆర్ అబద్దాన్ని నిజం చేయాలని చూస్తున్నారు. ఇక్కడ అనుమతులు లేకుండా మంత్రిగా ఇంత డబ్బును విదేశాలకు ఎలా తరలించారన్న దానిపైనే కేసు పెట్టారు. కానీ దీనికి కెటిఆర్ ఇప్పటికీ సూటిగా సమాధానం చెప్పడం లేదు. సుప్రీంకోర్టు దాకా వెళ్లి క్వాష్ పిటిషన్లు మాత్రం వేస్తున్నారు. అబద్దాలు ఆడేవారికి అరుపులు ఎక్కువ అన్నట్లుగా ఉచ్చనీచాలు మరచి ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం అవినీతి అబద్దమా..ధరణి అక్రమాలు అబద్దమా...సిరిసిల్ల భూముల పందేరం అబద్దమా...ఫార్ములా కేసులో 55 కోట్లు దాటించింది అబద్దమా.. అన్నది మాత్రం చెప్పడం లేదు. నోరుంది కదాని, రాయడానికి, వినడానికి కొందరు ఉన్నారు కదాని పదేళ్ల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు నానాయాగీ చేస్తున్నారు. ఎసిబి విచారణను తప్పుపడుతున్నారు.ఇక్కడ గమనించాల్సిందేమంటే..అరెస్టును నిలుపుదల చేయాలన్న కేటీఆర్ అప్పీల్ కూడా తిరస్కరణకు గురైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసుల్లో తెలిపారు. నాపై అక్రమ కేసు పెట్టారని, ఇది రాజకీయ ప్రేరేపిత లొట్టపీసు కేసు అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కేసులో అసలు పసలేదని భావిస్తే...హైకోర్టు క్వాష్ పిటిషన్ ఎందుకు కొట్టేసినట్లు..కెటిఆర్ సమాధానం చెప్పాలి. ఎసిబి విచారణ





చేయవచ్చని కూడా చెప్పింది. అవినీతిపరులకు అంతా అవినీతే కనిపిస్తుందని ఆరోపించి నంత మాత్రాన కెటిఆర్ అవినీతి వ్యవహారం నుంచి తప్పించుకోలేరని గుర్తించాలి. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమకేసు పెట్టారని ఆరోపిస్తున్న కెటిఆర్...అదే అధికారం అడ్డం పెట్టుకుని పదేళ్ల పాటు విచ్చలవిడిగా చేసిన అక్రమాలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదు.నేనెలాంటి తప్పు చేయలేదని, నాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది... సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తా... జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చర్చకు సిద్ధం...ఏసీబీ, ఈడీ విచారణకు కూడా హాజరవుతా ..అంటున్న కెటిఆర్ పదేపదే కోర్టు మెట్లు ఎక్కాలని ఎందుకు చూస్తున్నారో చెప్పాలి. ప్రపంచంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఫార్ములా ఈ-కార్ రేస్‌ను నిర్వహించామని, దాని నిర్వహణకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాలకు మంత్రి హోదాలో సంతకాలు చేశానని ఏసీబీ అధికారుల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చినట్టు సమాచారం. అయితే ఆర్థిక అనుమతులు లేకుండా ఎందుకు డబ్బును దాటించారన్న దానికి సూటిగా సమాధానం చెప్పడం లేదు. డొంకతిరుగుడు మాటలు మానేసి డబ్బులు ఎందుకు దాటించారో చెప్పాలి. కానీ దీనికి సమాధానం లేదు. ఈ ఫార్ములా ఆగిపోవడంతో హైదరాబాద్ బ్రాండ్ దెబ్బతిన్నదని గగ్గోలు పెడితే చెవిలో ఎవరూ పూలు పెట్టుకోలేదని గుర్తించాలి. ముఖ్యంగా క్యాబినెట్ ఆమోదం లేకుండా డబ్బులు ఎలా బదిలీ చేశారనే అంశం గురించి ప్రశ్నిస్తుంటే..ఇంతవరకు కెటిఆర్ లేదా ఆయన అనుచర గణం సమాధానం ఇవ్వండ లేదు. ఈ ఒక్క కేసే కాదు వంద కేసులు పెట్టినా పోరాటం ఆపబోమని, ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని అహంకార పూరిత ప్రకటనలు చేసినంత మాత్రాన అవినీతి కేసులు ఆగిపోవు. నేను ఎలాంటి తప్పు చేయలేదు.. ఎవరికీ తలవంచేది లేదు అని ప్రజలు ఎంతోకాలం మభ్య పెట్టలేమని కెటిఆర్ గుర్తిస్తే మంచిది. ఫార్ములా ఈ రేస్‌లో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే ఏసీబీ విచారణ చేపట్టిందని వాదించడం ద్వారా కెటిఆర్ తన పార్టీ వాళ్లకు నమ్మకం కలిగించవచ్చు..కానీ ప్రజలకు, ఎసిబికి నమ్మకం కలిగించలేరు. ఏసీబీ కేసులో పసలేదనే విషయం కేసు పెట్టినవారికి కూడా తెలుసంటూ ఇంకా బుకాయింపులు ఎందుకో కెటిఆర్ గారు చెప్పాలి. పస ఉందా లేదా అన్నది వారు విచారణలో తేలుస్తారు. అప్పటి వరకు కొంచెం ఓపిక పట్టాలి. అవినీతి కేసులు ఒక్కొక్కటి బుసకొడుతూ బయటకు వస్తుంటాయి. సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్‌తోపాటు, హెచ్ఎండీఏ కమిషనర్ దానకిశోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా కేటీఆర్‌ను ఎసిబి ప్రశ్నిస్తోంది. రేసు రద్దు వల్ల జరిగిన నష్టానికి ముఖ్యమంత్రి పైన కూడా కేసు నమోదు చేయాలనే వితండవాదన కూడా కెటిఆర్ తెరపైకి తెచ్చారు. రేసుల వల్ల ఇమేజ్ పెరిగితే గుర్రాలు, పత్తాల రేసులు కూడా పెట్టుకోవచ్చు. ఇక రేసులతో ఏమైనా చేయవచ్చనే మూర్ఖవాదన నుంచి కెటిఆర్ బయటపడితే మంచిది. అవినీతి ఎవరు చేసినా శిక్షార్హులే. అందుకు కెటిఆర్ కాదు..మరెవరూ అతీతం కాదని గుర్తించాలి.

# లొట్టపీసు కేసులో కెటిఆర్ అరెస్ట్ అయితే..?

- పార్టీని ముందుకు తీసుకెళ్లేదెవరో..
- పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ ఇదే
- పెద్దాయన ఫామ్‌హౌజ్ వీడి వస్తారా అన్నది అనుమానమే

**హైదరాబాద్,జనవరి15 వెలుతురు:**
బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి తమ సానూభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతే÷-స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని ముస్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా



నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసుకుంటానని ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు. ప్రజాధనం దుర్వినియోగమవుతుంటే కాపాడలేకపోవడం వాస్తవమే అన్న నిజాన్ని ఈ లొట్టపీసు కేసులో ఏ2గా ఉన్న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ గుర్తించి వుంటారు. ఎసిబి విచారణలో ఆయన తప్పకుండా నిజాలు చెప్పేవుంటారు. కేబినెట్ ఆమోదం లేకపోవడం, ఆర్థికశాఖ అనుమతి తీసుకోకపోవడం వంటివి కెటిఆర్ మంత్రిగా తెలుసుకోకుండా చేసిన పనులు. అయితే ఏమీ కాదులే ..అంత మనదే రాజ్యం అన్న ధీమాలో కెటిఆర్ ఉండివుంటారు. అంతేనా అంటే ఇక కాబోయే సిఎంను నేనే అని కూడా భావించి ఉంటారు. అందుకే ఈ బరితెగింపు నిర్ణయం తీసుకుని ఉంటారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో ఎక్కువగా డాక్యుమెంట్లు, ఇతర ఆధారాల అనుగుణంగానే విచారణ జరుగుతుంది. ఇలాంటి విషయలు ఏవైనా అరవింద్ కుమార్ ఎసిబికి అందించివుంటే .. కేటీఆర్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయినట్లేనని భావించాలి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినతర్వాత ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. అలాంటిది ఓ విదేశీ కంపెనీకు డబ్బు చెల్లింపులు చేయడం మరీ నేరం. ఇకపోతే ఫార్ములా- ఈ కార్ రేసింగ్ స్కాంలో ప్రాథమిక ఆధారాలున్నట్టు హైకోర్టు స్పష్టం చేయడం బీఆర్ఎస్‌ను వణికిస్తోంది. గత వారం రోజులుగా కేటీఆర్ ప్రదర్శిస్తున్న అసహనం ఆయన తప్పును బయటకు వెల్లడిస్తోంది. తనతోపాటు తన అడ్వకేట్లను అనుమతిస్తేనే విచారణకు హాజరవుతానని మొండికేయడం, విచారణకు రాకుండా వెనక్కి వెళ్లిపోవడం ద్వారా ఆయన తన దురుసుతనాన్ని ప్రదర్శించారు. ఈ కేసు మొదలయినప్పటి నుంచి గమనిస్తే...చట్టాలకు తాము అతీతులమనే అహంభావం ఆయన ప్రవర్తనలో కనిపిస్తున్నది. అంతేకాదు.. ఈ వ్యవహారంలో ఏసీబీ, ఈడీ కేసులు నమోదుచేసిన నాటి నుంచి కేటీఆర్ మీడియా ముందు దురుసుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ కేసు ను ఓ లొట్టపీసు కేసుగా అభివర్ణించారు. ఆయనో లొట్టపీసు ముఖ్యమంత్రి అంటే ఇంకా పలురకాలుగా నోరుపారేసుకుంటూనే ఉన్నారు. ఎసిబి విచారణ నుంచి బయటకు వస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడ వద్దన్నందుకు కూడా నోరుపారేసుకున్న తీరును చూశాం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదని అంటూ వీరావేశం ఎత్తుతున్నారు.కానీ, ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతుండటం చూస్తే.. కేసులో దమ్ముందని, తనకు చుట్టుకుంటోందని గమనించి ఉంటారు. అందుకే కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు బయలుదేరుతూ, ఎసిబి విచారణ నుంచి వచ్చిన తరవాత కూడ మీడియా ముందుకువచ్చి, ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విచక్షణా రహితంగా దూషించిన తీరు సభ్యసమాజం సిగ్గుతో తలదించు కునేలా చేసింది. కేసును రాజకీయ ప్రేరేపిత కుట్రగా చూపే ప్రయత్నంలో భాగంగా అసభ్యకర వ్యాఖ్యలను, అసంబద్ధ సవాళ్లను చేస్తున్నారు. నిజానికి నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయపన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇక కెటిఆర్ స్థానంలో ఎవరుండి పార్టీని నడపాలన్నది వారి ముందున్న సమస్య. బహుశా కవిత ఈ భారన్ని భుజాన వేససుకునే అవకాశం లేకపోలేదు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కోతలు విధించొద్దు : హరీశ్‌రావు

**సిద్దిపేట,జనవరి 15 ( వెలుతురు):**
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వర్చువల్‌గా నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని వీరంతా కూలీ పనికి వెళ్లే నిరుపేదలు అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారు. రాష్ట్రంలో కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు. గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని ప్రభుత్వం చెప్పడం దురదృష్ట కరమన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలీ కాదు అని అంటున్నారు. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలీగా గుర్తింపు ఉంటుందనే నిబంధన కూడా సరైంది కాదన్నారు. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్లని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది.

ఈ నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం మార్చి రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు గుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి రైతు భరోసా కింద రూ.1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద రూ.12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వం అని ప్రభుత్వం చెప్పడం శోచనీయమన్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది రూ.1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. గుంట, రెండు గుంటలు ఉన్న రైతులు రైతు భరోసా తీసుకోవడం వల్ల రైతు కూలీలకు ఇచ్చే రూ.12,000 నష్టపోతారు. కావున ఇలాంటి రైతులకు రైతు భరోసా కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులుగా గుర్తించాలని ఆయన సూచించారు. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే కార్డు కోల్పోతారు. కాబట్టి ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలన్నారు.

cinema



## కరీంనగర్ ఆలయాలను సందర్శించిన బ్రహ్మానందం


టాలీవుడ్ కమెడియన్ బ్రహ్మానందం సంక్రాంతి పండుగ వేళ కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు బ్రహ్మానందం. ఈ సందర్భంగా ఆయా ఆలయాల పూజారులు బ్రహ్మానందంను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిన్న జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బ్రహ్మానందం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఇక ఇవాళ గిద్దెపేరుమాండ్ల ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ పూజారి శంకర శర్మ.. బ్రహ్మానందం చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కరీంనగర్‌లోని తమ బంధువుల ఇంటికి.. సంక్రాంతి పండుగకు వచ్చినట్లు బ్రహ్మానందం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను కూడా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయా ఆలయాల్లో బ్రహ్మానందం కనిపించే సరికి స్థానికులు షాక్‌కు గురయ్యారు. బ్రహ్మానందంతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు కరీంనగర్ వాసులు ఆసక్తి చూపారు.

## మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత



ప్రముఖ నటుడు మోహన్‌బాబు రెండో తనయుడు మంచు మనోజ్ బుధవారం తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ భార్య మౌనికతో కలిసి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి సతీసమేతంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మనోజ్ దంపతులకు ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం అభిమానులతో కలిసి ఊరేగింపుగా మోహన్‌బాబు వర్సిటీకి బయలుదేరారు. వర్సిటీకీ మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. వర్సిటీకి చేరుకున్న మనోజ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పడంతో మనోజ్ వెనుదిరిగి నేరుగా నారావారిపల్లెకు చేరుకున్నారు. అక్కడ భార్య మౌనికతో కలిసి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. మంత్రితో ఏం చర్చించారన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.




# గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం #SaveTheCinema అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరీకి మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

## గేమ్‌ఛేంజర్‌పై నేను సంతృప్తిగా లేను : శంకర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

# 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

### వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు







టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్‌ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్టులు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటీకి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.

## పొంగల్ స్పెషల్......జైలర్-2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్-2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.



## తెర వెనుక బాలయ్య కష్టమిది.. 'డాకు మహారాజ్' మేకింగ్ వీడియో చూశారా!

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డాకు మహారాజ్. వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్‌తో థియేటర్లలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి తర్వాత మరో బ్లాక్ బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు బాలయ్య. అయితే ఈ సినిమా కోసం బాలయ్య ఎంత కష్టపడ్డాడో తెలుపుతూ చిత్రబృందం మేకింగ్ వీడియోను విడుదల చేసింది. కాగా ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.




# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సిక్వెల్

## హీరో ఎవరంటే..?

గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.






## దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ

రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్నూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

## 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు
- భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజర్
- టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం



**వాషింగ్టన్,జనవరి15( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైడెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరపున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

## నకిలీ డాక్టర్ మాములుగా లేదుగా





**అదిలాబాద్, జనవరి 15. వెలుతురు:**
ఎంబీబీఎస్ అని రాసుకున్నంత మాత్రాన డాక్లర్లు కారు. కామారెడ్డి జిల్లాలో ఇట్లాంటి వ్యవహారమే వ్యవహారం కలకలం రేపింది.షైన్ స్టార్ హాస్పిటల్‌లో తనిఖీలు చేస్తే ఫేక్ డాక్టర్ దగాపర్వం బయటపడింది. మందమర్రి మండలం రామకృష్ణ పూర్‌కు చెందిన రవీందర్? ఫేక్ డాక్టర్ సర్టిఫికెట్‌తో పెద్ద కథే నడిపాడు. డిగ్రీ ఫెయిల్.. కానీ ఎంబీబీఎస్ పూర్తి చేసినట్టు కటింగ్ ఇస్తూ ఎందర్నో బురిడీ కొట్టించాడు.రవీందర్ అనేరియల్‌డాక్టర్ సర్టిఫికెట్లను డూప్లికేటు చేశాడు.
అతని ఫోటో వున్న తన ఫోటో అతికించాడు. గాంధీ ఆస్పత్రిలో పనిచేసినట్టు బాగా కవర్ చేశాడు. హాస్పిటల్ యాజమాన్యాలను బురిడీ కొట్టించి గత మూడేళ్లుగా ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో పనిచేశాడు. దొరికితే దొంగ దొరకనంత వరకు దర్జాగా డాక్టర్ బాబుగా కటింగ్ ఇచ్చాడు. ఇతను రాసిన ప్రిస్క్రిప్షన్ చూసి? సమ్ థింగ్ ఈజ్ రాంగ్ అని పసిగట్టిన ఓ వ్యక్తి.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంకేం అతను పనిచేస్తున్న హాస్పిటల్‌కు వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫై చేస్తే అసలు సంగతి బయటపడింది.దొరకనంత వరకు డాక్టర్‌బాబుగా దర్జా వెలగబెట్టిన ముల్కల రవీందర్..కామారెడ్డి ఖాకీలకు అడ్డంగా బుక్కయ్యాడు. ఎంబీబీఎస్ చదవకుండా డాక్టర్‌గా ఎలా మేనేజ్ చేశాడు. ఆరా తీస్తే నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయి. తనిఖీ చేస్తే ఫేక్ ఆధార్ కార్డు, మరికొన్ని ఫేక్ సర్టిఫికెట్స్ దొరికాయి. అతని దగ్గరి నుంచి సెల్ ఫోన్, ల్యాప్ ట్యాప్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇతనొక్కడే..ఇతనితో దంటగట్టిన ఇలాంటి బాపతుగాళ్లు ఇంకా వున్నారా? అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు కామారెడ్డి పోలీసులు.

## హామీలు మరచిన ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

- నియోజకవర్గంలో విమర్శల జోరు

**నిజామాబాద్,జనవరి15( వెలుతురు):**
ఆర్మూర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి తన నియోజకవర్గం ప్రజల నుంచి తీవ్ర వ్యతికత ఎదురవుతోంది. ఇందులోభాగంగా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు మరచి పోయారని ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్మూర్ కి రావద్దంటూ రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా ఆర్మూర్, నందిపేట మండల కేంద్రాల్లో పోస్టర్లు అంటించి నిరసన తెలియజేస్తున్నారు. తెలంగాణ రైతులకు కేంద్రం సంక్రాంతి కానుక.. నిజామాబాద్?లో పసుపు బోర్డు ఇక కొందరు స్థానికులు స్పందిస్తూ ఎన్నికల సమయంలో రాకేష్ రెడ్డి రూపాయి వైద్యం, గ్రామానికి 10 ఇళ్ల, యువతకి ఉపాధి అంటూ హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి రాగానే హామీలు మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఏదైనా అవసరం ఉంటే హైదరాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటికి రావద్దని చెబుతున్నారని పేదలంటే అంత చులకన భావం ఎందుకంటూ ప్రశిస్తున్నారు.

# ఢిల్లీ మరోసారి ఆప్‌కు దక్కేనా!




**న్యూఢిల్లీ,జనవరి15( వెలుతురు):**
నాలుగోసారి ఢిల్లీ ఎన్నికల బరిలో దిగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోమారు సీఎం కుర్చీపై కన్నేశారు. పదకొండేండ్ల క్రితం 2013లో తొలిసారి పోటీ చేసి మెజారిటీ రాకున్నా ఆయన సీఎం అయ్యారు. అయితే, 48 రోజులు మాత్రమే అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత వరుసగా 2015, 2020 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించారు. అయితే, ఈసారి మాత్రం బీజేపీ రూపంలో ఆయనకు పెనుసవాలు ఎదురుకాబోతున్నది.
ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకొని పెట్టుకున్నది. 1998 డిసెంబర్‌లో ఓడిన తర్వాత బీజేపీ ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి రాలేకపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధిస్తున్నా ఢిల్లీ సీఎం పీఠం మాత్రం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మారింది. ఈ నేపథ్యంలో ఈసారి గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నది. 'ఆప్' ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తున్నది. ఇక, 1998-2013 మధ్య 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క సీటూ గెలువలేకపోయింది. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధిస్తున్న 'ఆప్'కు పార్లమెంటు ఎన్నికలు మాత్రం కొరుకుడుపడటం లేదు. ఏడు స్థానాల్లో ఒక్కటంటే ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక చతికిలపడుతున్నది. గత ఎన్నికల్లో విజయం సాధించిన కేజ్రీవాల్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతూ వస్తున్నది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న ఢిల్లీలో అంతంత మాత్రంగానే ఉండే అధికారాలను కూడా అడ్డుకుంటున్నది. తనకు అనుకూలమైన లెఫ్టినెంట్ గవర్నర్లను నియమించుకొని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నది. 'ఆప్'లో నంబర్ టూగా పరిగణించే ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అవినీతి కేసులో నెలలపాటు నిర్బంధించింది.
మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్ట్ అయిన ఆయన 5 నెలలపాటు జైలులో గడిపారు. బెయిలుపై బయటకు వచ్చాక సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి క్యాబినెట్‌లో కీలక సభ్యురాలు ఆతిశీ మార్లెనాకు ప్రభుత్వ పగ్గాలు అప్పగించారు. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్థురాలు, విధేయురాలైన మంత్రిగా పనిచేసిన ఆమె నేతృత్వంలోని 'ఆప్' సర్కారు పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త వాటిని ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనది 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన'. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతినెల రూ. 1000 చొప్పున అందిస్తారు. కాంగ్రెస్, బీజేపీ కూడా ఇలాంటి నగదు బదిలీ పథకాలనే పోటాపోటీగా ప్రకటించాయి. ప్రజా సంక్షేమ పథకాలతోపాటు విద్య, వైద్య రంగాల్లో పేద, దిగువ మధ్య తరగతి ప్రజలకు చేసిన మేలు కారణంగా ఈ ఎన్నికల్లో సైతం విజయంపై 'ఆప్' ధీమాగా ఉన్నది.
అయితే, రాజకీయ పండితులు మాత్రం ఈ అసెంబ్లీ ఎన్నికలు పాలకపక్షమైన 'ఆప్'కు అత్యంత కఠిన పరీక్షగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు. 'ఆప్' అగ్రనేతల్లో చాలామంది నిన్నమొన్నటి వరకు వివిధ అవినీతి కేసుల్లో నిర్బంధంలో ఉన్నారు. అయినా, కేజ్రీవాల్ దూకుడు, పోరాట పటిమతో ఎన్నికల ప్రచారంలో జాతీయపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ కన్నా చాలా ముందున్నట్టు కనిపిస్తున్నది. ఇప్పటికే అన్ని సీట్లకూ ఆప్ తమ అభ్యర్థులను ప్రకటించింది. 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. గతంలో 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్నా దేశంలోని మిగతా ప్రాంతాల్లో మాదిరిగానే హస్తినలో కూడా జనం మద్దతును కాంగ్రెస్ కోల్పోయింది. గత పదేండ్లుగా ఢిల్లీ అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని ఈ జాతీయపక్షం గతమెంతో ఘనమనే భ్రమల నుంచి ఇంకా బయటపడటం లేదు. ఒంటరి పోరుకు భయపడుతున్న ఈ పార్టీ చివరి క్షణంలోనైనా 'ఆప్'తో పొత్తు కుదరకపోతుందా అనే ఆశతో కాలం గడుపుతున్నది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో ఆప్-కాంగ్రెస్ పొత్తు మంచి ఫలితాలు ఇవ్వకపోగా 'ఆప్'కు నష్టదాయకంగా మార్చింది. పొరుగున్న ఉన్న హరియాణాలో మాదిరిగానే ఆప్, కాంగ్రెస్ మధ్య ఢిల్లీలో పొత్తు ఉండదని కేజ్రీవాల్ ఇది వరకే ప్రకటించారు. ఈడీ, సీబీఐలను 'ఆప్' నేతలపై ఆయుధాలుగా వాడిన బీజేపీ విషయానికి వస్తే కేజ్రీవాల్ మళ్లీ అధికారంలోకి రాకుండా అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది. ఒకవేళ 'ఆప్' గతంలో మాదిరిగా భారీ మెజారిటీతో గెలిచినా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి న్యాయపరమైన చిక్కులున్నాయా? లేవా? అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాస్త కోలుకుందనుకున్న కాంగ్రెస్ ఇటీవలి హరియాణా, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో చావు దెబ్బతిన్న కారణంగా ఢిల్లీ రేసులో అసలు ఉందా? అనే అనుమానం వస్తున్నది. 'ఫిర్ లాయేంగే కేజ్రీవాల్' (కేజ్రీవాల్‌ను మళ్లీ గద్దెనెక్కిద్దాం) అనే ఆమ్ ఆద్మీ పార్టీ నినాదానికి, 'బదల్ కే రహేంగే' (పాలకపక్షాన్ని మార్చేద్దాం) అనే బీజేపీ పిలుపు మధ్య జరుగుతున్న ప్రజా సమరంలో గెలుపు ఎవరిదో వచ్చే ఫిబ్రవరి 8న జరిగే ఓట్ల లెక్కింపుతో తేలిపోతుంది.

# పంచాయితీల నుంచి ట్రాక్టర్లు జప్తు



**అదిలాబాద్, జనవరి 15. వెలుతురు:**
పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణకు కోనుగోలు చేసిన చెత్త సేకరణ ట్రాక్టర్ల బకాయిల పంచాయితీ ముదిరింది. పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా ట్రాక్టర్ల కొనుగోలుకు సం బంధించి కిస్తీలు చెల్లించకపోవడంతో టాక్టర్లను జప్తు చేస్తామంటూ షోరూం యజమా నులు పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు జారీ చేస్తున్నారు. నిర్మల్ జిల్లా అధికారుల్లో కలవరం సృష్టిస్తున్నది. లీడ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు ఇప్పటికే కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీపీవో శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు.దీంతో షోరూంల యజమానులతో సంప్రదింపులు చేస్తున్నారు. ఆరు నెలల నుంచి సంప్రదింపులకే పరిమితమవుతున్నారని బకాయిలు చెల్లించడం లేదని యజమానులు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని 2021-22 సంవత్సరంలో ప్రభుత్వ గ్యారంటీ కింద టాక్టర్లు మంజూరు చేసింది. జీరో అడ్వాన్స్ కింద ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌ను కొనాలని అప్పట్లో ప్రభుత్వం ఒత్తిడి తెచ్చింది. జిల్లా మొత్తం 396 గ్రామ పంచాయతీలు ఉండగా 396 ట్రాక్టర్లను లీడ్ బ్యాంక్ అధికారుల ప్రోత్సాహంతో కిస్తీల రూపంలో చెల్లిం చే విధంగా టాక్టర్లు కొన్నారు.కొన్ని నెలల వరకు కిస్తీలు చెల్లించినా.. ఆ తర్వాత ఎన్నికలు రావడం, బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అంతా తలకిందులైంది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండటం, ప్రభుత్వాలు ప్రతి నెల విడుదల చేయాల్సిన నిధులు విడుదల చేయకపోవడంతో కిస్తీల చెల్లింపు నిలిచి పోయాయి. నిర్మల్ జిల్లాలో 92 పంచాయతీల్లో ట్రాక్టర్ల కిస్తీల బకాయిలు పేరుకుపో యాయి.మొత్తం రూ.65 లక్షలు చెల్లించాల్సి ఉన్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బకాయి ఏడాది క్రితమే చెల్లించా ల్సి ఉండగా నిధులు లేమితో చెల్లించకపోవడంతో వడ్డీ వేయడంతో మరింత భారం పడుతున్నది. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో ఆలోపే బకాయిలు చెల్లించాలని బ్యాంకర్లు, షో రూ ం యజమానులు ఒత్తిడి తెస్తున్నారు. జిల్లాలో ట్రాక్టర్‌ల కిస్తీలు బకాయిలు ఉన్న మాట నిజమే. నిధుల కొరత కారణంగా చెల్లింపులో ఆలస్యమవుతున్నది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న పంచాయతీల కిస్తీలు చెల్లించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు సర్దుబాటు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే మిగిలిన బకాయిలు చెల్లిస్తాం. నిర్మల్ జిల్లాలో బ్యాంకు గ్యారంటీ కింద అధికారుల ఆదేశాల మేరకు వివిధ వివిధ బ్యాంకుల ద్వారా 396 పంచాయతీలకు టాక్టర్ రుణాలు ఇచ్చాం. ఇప్పటికి జిల్లాలో 92 టాక్టర్ల కిస్తీలు రూ.65 లక్షలు బకాయి ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో నిధులు లేక బకాయిలు చెల్లించడంలేదు. ఉన్నతాధికారుల నుంచి బాకాయిల చెల్లింపుల కోసం ఒత్తిడి తేవడంతో ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. బాకాయిలు చెల్లిస్తామని చెపుతున్నారుగానీ చెల్లించడంలేదు. కిస్తీలు కట్టకుంటే షో రూం యజమానులు ట్రాక్టర్లను తీసుకెళ్తామంటున్నారు.

# ఊరంతా సంక్రాంతి పండగా

- ఏటేటా మూడ్రోజుల పాటు పండగే పండగ
- ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంప్రదాయం




**నిజామాబాద్,జనవరి15( వెలుతురు):**
ఆ ఊరిలో సంక్రాంతి సంబరాలు కలసికట్టుగా, ఏటేటా నిర్వహిస్తు న్నారు. ఎవరెక్కడ ఉన్నా తప్పకుండా సొంతూరుకు వచ్చి మూడ్రోజులు గడిపి పండగ చేసుకోవడం ఆనవాయితీగా చేసుకున్నారు. కన్న తల్లిని, జన్మభూమిని ఎప్పటికీ మరవద్దన్న ఆదర్శాన్ని ఆ గ్రామస్తులు పాటిస్తున్నారు. దేశ, విదేశాల్లో ఎక్కడున్నా ప్రతి సంక్రాంతికి స్వగ్రామానికి చేరుకొని అంతా కలిసి ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామానికి చెందిన వారంతా జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్ పేరిట 12ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. మనుషుల మధ్య సంబంధాలు తెగిపోయి ప్రజలు తమ మూలాలు మర్చిపోతున్నారు. జన్మభూమిని, కన్న తల్లిదండ్రులను, చిన్ననాటి జ్ఞాపకాలను మర్చిపోవద్దనే ఉద్దేశ్యంతో జన్మభూమి ట్రస్ట్‌ను నెలకొల్పామని తెలిపారు. 12ఏళ్లుగా సంక్రాంతి సంబరాలను స్వగ్రామంలో చిన్ననాటి మిత్రుల మధ్య జరుపుకుంటున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నవారంతా ఊరికి తరలివచ్చి పండగలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఏటా సంక్రాంతిని ఊరూరా పెద్దలు, పిన్నలు, మహిళలు అంతా కలిసి సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఈ యేడు కూడా అదే సంప్రదాయం కొనసాగించి, పల్లె వాతావరణాన్ని పరిమళింప చేశారు. గ్రామానికి చెందిన ఉద్యోగులు, గ్రామస్తులు కలిసి 2013 జనవరిలో జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ యువత, పిల్లలు గ్రామీణ ప్రాంత పండుగలు, సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగను సంబురంగా జరుపుకుంటున్నారు. మూడు రోజులపాటు స్వాగత తోరణాలు, డీజే పాటలతో ఊరంతా సందడిగా మారుతుంది. మంగళవారం సంక్రాంతి పండగను, బుధవారం కనుమ పండగను అందరం కలసి జరుపుకున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.. గ్రామానికి చెందిన వారు చాలామంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంకా కొందరు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. ఎవరు ఎక్కడున్నా ఏడాదికి ఒకసారి సంక్రాంతికి సొంతఊరికి రావాలని నిర్ణయించుకున్నారు. 12 ఏండ్ల కింద ఈ నిర్ణయం తీసుకోగా ప్రతిఒక్కరూ విధిగా పండుగకు ముందు ఊరికి చేరుకుంటున్నారు. ఈ యేడు కూడా ఎక్కడెక్కడో ఉన్నవారంతా సంక్రాంతికి రెండు రోజుల ముందే గ్రామానికి చేరుకున్నారు. యోగక్షేమాలతు, పలకరింపులతో సరదాగా గడిపారు. ఏడాదంతా పనుల్లో తీరిక లేకుండా గడిపిన వారంతా బంధువులను, పాత మిత్రులను కలుసుకుని సంబరపడ్డారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. పండుగ వేడుకల్లో భాగంగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీ, తాడాట, కుర్చీలాట, పురుషులకు ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, షటిల్ లాంటి పోటీలు పెట్టారు. కనుమ నాడు ఊరంతా ఒకదగ్గరే భోజనాలు చేపట్టారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com